నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
ఆదివారం | జనవరి 12, 2025 | www.navatelangana.com

పల్లెలకు... పయనం

సంక్రాంతి పండుగకు సంబరాలు చేసుకునేందుకు ప్రజలు తమ పిల్లాపాపలతో కలిసి పట్టణం నుండి పల్లెలకు పయనమయ్యారు. విద్యా సంస్థలకు సెలవులు ఇవ్వడంతో హాస్టల్లో ఉండే విద్యార్థులు ఇంటి బాట పట్టారు. ఉద్యోగులకు కూడా రెండు రోజులు సెలవుదినాలు కలిసి రావడంతో శనివారం నుండే తమ సొంతూర్లకు పయనమయ్యారు. దీంతో పంతంగి టోల్‌గేట్ వద్ద కార్లు బారులు తీరాయి. ప్రయాణికులతో బస్టాండ్‌లు , బస్సులు కిక్కిరిసిపోతున్నాయి.



పంతంగి టోల్‌గేట్ వద్ద బారులు తీరిన కార్లు







ఫొటోగ్రాఫర్ వెంకట్



నల్లగొండ బస్టాండ్‌లో..

సాగర్‌లో ఉపముఖ్యమంత్రి ,మంత్రులకు ఘన స్వాగతం

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నాగార్జునసాగర్‌లో నిర్వహించిన గిరిజన ,ఆదివాసి శిక్షణా ముగింపు సమావేశాలకు శనివారం నాడు హాజరైన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు జిల్లా రెవెన్యూ ,పోలీస్ యంత్రాంగం, శాసనసభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన ఆదివాసి శిక్షణ ముగింపు సభకు హాజరు అవ్వటానికి హెలికాప్టర్లో సాగర్ కు చేరుకున్న ఉప ముఖ్యమంత్రి మంత్రులకు స్థానిక బీసీ గురుకుల పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పి శరచంద్ర పవర్, నాగార్జునసాగర్ శాసనసభ్యులు జయ వీర్ రెడ్డి, బాలు నాయక్ ,, లక్ష్మారెడ్డి, బీర్ల ఐలయ్య , రామచంద్రనాయక్ , రామదాసు, ట్రైకర్ చైర్మన్ బెల్లయ్య నాయక్ డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ , నందికొండ మున్సిపాలిటీ చైర్ పర్సన్ అన్నపూర్ణ ఘనంగా స్వాగతం పలికారు . వీరితోపాటు అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సాగర్ చీఫ్ ఇంజనీర్ అజయ్ కుమార్,, జన్కో సీఈ మంగేష్ నాయక్, సాగర్ డ్యాం ఎస్ఈ శ్రీధర్ రావు, పెద్దవూర తహసీల్దార్ సరోజి నీ పావని, డిఎస్పి రాజశేఖర్ రాజు లు ఉన్నారు. అనంతరం శిక్షణ శిబిరాల సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డిలు శాసనసభ్యులు కుందూరు



జయవీర్ రెడ్డి బాలు నాయక్ సామ్యూల్, ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆదివాసి గిరిజనులు అన్ని విధాలుగా అభివృద్ధి పరిచి వారి జీవితాలలో వెలుగులు తెస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజా యుద్ధ నౌక గద్దర్ తనయుడు సూర్యం ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు రాజ్యాంగం పరిరక్షించాలని మెమోరండం అందజేశారు. వారం రోజులుగా శిక్షణ పొందిన గిరిజన ఆదివాసి నాయకులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ ఉపముఖ్యమంత్రి కి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ కార్యదర్శి రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కర్నాటి లింగారెడ్డి తదితరులు ఉన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



జనవరి 25 నుండి 28 తేదీ వరకు సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. శనివారం పట్టణంలోని నర్ర రాఘవరెడ్డి భవనంలో ఆ పార్టీ పట్టణ కమిటీ సమావేశం ఒంటెపాక కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలతో పారిశ్రామిక రంగం వ్యవసాయ రంగం దివాలా తీసిందన్నారు. విద్య వైద్యం సామాన్యులకు అందని ద్రాక్షలా మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం, అవినీతి, ధరలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అంబానీ, అదానిలాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా అమ్మేస్తుందన్నారు ప్రభుత్వ రంగాన్ని క్రమంగా ప్రవేటుకరిస్తుందని దుయ్యబట్టారు. ప్రజా సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతుందన్నారు. దేశభక్తి ముసుగులో దేశ సంపదను కొల్లగొడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లతో పాటు చేసిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, వంటిపాక వెంకటేశ్వర్లు, నాయకులు సా కుంట్ల నరసింహ, చెన్నబోయిన నాగమణి, గింజల లక్ష్మి, గురుజ స్వరూప, పన్నాల శశికళ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులువీరేపల్లి వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-మిర్యాలగూడ

భవిష్యత్తులో బలమైన ప్రజా ఉద్యమం ఉధృతం చేయడానికి సిద్ధం కావాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్ కోరారు. మండలంలోని యాదగారపల్లి గ్రామం లో ఆ పార్టీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీజేపీ అధికారంలో వచ్చిన నాటి నుండి కార్మికులు, రైతులు, పేద ప్రజ వ్యతిరేక విధానాలను తీసుకువస్తూ రైతు వ్యతిరేక చట్టాలను కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి తప్పుడు పద్ధతుల్లో పరిపాలన చేస్తున్నదని, సమరశీల ఉద్యమాలకు పోరాటాలకు సన్నద్ధం కావాలని కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నిరుద్యోగ సమస్యను పరిష్కారం చేయడం కోసం మోడీ ఇచ్చిన హామీని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశ భవిష్యత్తు ఎర్రజెండాపై ఆధారపడి ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల నాయకులు కన్నెకంటి రామకృష్ణ, వస్కుల సూర్యం, పిల్లి సైదులు, గౌస్, నీరజ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సెకండ్ ఇయర్ ట్యూషన్ ఫీజు గడువు పెంచాలి

నవతెలంగాణ-శాలిగౌరారం

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ డిగ్రీ సెకండ్ ఇయర్ ట్యూషన్ ఫీజు పే చేయుటకు డిసెంబర్ 31న ఫీజు డేట్ ముగిసినందున చివరిగా మరో 3 రోజుల సమయం గడువు పొడిగింపు చేసి డిగ్రీ సెకండ్ ఇయర్ విద్యార్థులు ట్యూషన్ ఫీజు కట్టుకొనుటకు చివరి అవకాశం కల్పించి, విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ గంట చక్రపాణి హైదరాబాద్ గారిని విద్యార్థులు కోరుతున్నారు. గతంలో ట్యూషన్ ఫీజు పే చేయుటకు ఆన్ లైన్ నెట్ సెంటర్ల వద్దకు వెళ్లినప్పుడు వెబ్ సైటులు ఓపెన్ కాలేదని తీవ్రంగా మోరాయించాయని, ఎన్నిసార్లు ఆన్ లైన్ సెంటర్ల చుట్టూ తిరిగిన ఫీజు పే చేయలేకపోయామని, డిసెంబర్ లో తుఫాను వర్షాలు వచ్చాయని దీంతో ట్యూషన్ ఫీజు కట్టుకొనుటకు ఆన్ లైన్ సెంటర్ల వద్దకు వెళ్ళినప్పుడు వర్షాల కారణంగా షాపులు పూర్తిగా బంద్ చేశారు. ఇప్పటికైనా ఓపెన్ డిగ్రీ వైస్ ఛాన్స్ లర్ గంట చక్రపాణి గారు, డైరెక్టర్లు అందరూ కూడా పెద్ద మనసు చేసుకొని విద్యార్థులకు ఒక్కసారి 3 రోజుల గడువు పొడగి0పు చేసి ఇది చివరి అవకాశం కల్పించి విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని విద్యార్థులు వేడుకుంటున్నారు..

గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-నకిరేకల్

2025 - 26 విద్యా సంవత్సరానికి నకిరేకల్ లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 5వ తరగతి, 6 నుండి 9వ తరగతి వరకు బ్యాక్ లాగ్ సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. సీట్ల భర్తీ కోసం ఈనెల ఫిబ్రవరి 1వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 23వ తేదీన అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్లు వివరించారు. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అప్పుల పాలు

- ఎన్నికలప్పుడే రాజకీయం - తర్వాత అభివృద్ధేలక్ష్యం
- చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



బీఆర్ఎస్ పాలనలో అప్పుల పాలైన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని పన్నాలగూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 195 మంది లబ్దిదారులకు రూ.68.26 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిన తర్వాత అన్ని విధాలుగా అభివృద్ధి చేసే కార్యక్రమాలను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు రూ 500 కే గ్యాస్ 200 యూనిట్ల ఉచిత కరెంటు లాంటి పథకాలు ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రారంభించారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో 30 వేల పైచిలుకు రైతులకు రుణమాఫీ అయిందని తెలిపారు. బ్రాహ్మణవెల్లంల ప్రాజెక్టు కు రూ. 33 కోట్లు, అయిటిపాముల లిఫ్ట్ ఇరిగేషన్ కు రూ. 100 కోట్లు, పిలాయి పల్లికి రూ. 93 కోట్లు, ధర్మారెడ్డి కాల్వకు రూ .129 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికలప్పుడే రాజకీయమని, తర్వాత రాజకీయాలకతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. కేటీఆర్ పై కేసు పెడితే రాద్ధాంతం చేస్తున్నారని, రూ. 55 కోట్ల ను గుట్టు చప్పుడు కాకుండా విదేశీ కంపెనీలకు బదిలీ చేయడం అవినీతి కాదా అని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ గుత్తా మంజుల-మాధవ్ రెడ్డి, చిట్యాల మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, నకిరేకల్ పిఎసిఎస్ చైర్మెన్ నాగులంచ వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు నకిరేకంటి ఏసు పాదం, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు పార్టీ బీమా భరోసా

- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాద బీమా భరోసాగా ఉంటుందని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.మండలంలోని కొండూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వల్లపు కొండల్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా అతనికి మంజూరైన రెండు లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును శనివారం హైదరాబాదులోని తన నివాసంలో కొండల్ భార్యకు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగదీశ్వర్,రైతుబంధు సమితి మండల మాజీ కన్వీనర్ బచ్చు రామకృష్ణ, జిల్లా నాయకులు రామిడి



వెంకటరమణారెడ్డి,చెరుకు లింగం గౌడ్,మాజీ ఎంపిటిసి ఊరు పక్క సరిత నగేష్,అయిలి లక్ష్మీ నరసింహ,మాజీ సర్పంచులు కుంభం మాధవరెడ్డి,వల్లపు పర్వతాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు వల్లపు సైదులు యాదవ్,నాయకులు రామిడి మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్‌లో.. సంక్రాంతి సంబరాలు



నవతెలంగాణ-మిర్యాలగూడ

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో పిల్లలు, టీచర్లు సంయుక్తంగా నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. పిల్లలు రంగు రంగుల ముగ్గులతో ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. వివిధ ఆకృతులలో మంచి సందేశానిచ్చే ముగ్గులను చాలా అందంగా వేసి, రకరకాల పూలతో అలంకరించి చూపరులను ఆకట్టు కున్నారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథి గా మిర్యాలగూడ ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్, నార్కోటిక్స్ సబ్ ఇన్‌స్పెక్టర్ పర్వీన్, సహ సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య హాజరయ్యారు. ముగ్గుల పోటీల్లో న్యాయనిర్ణేతలు గా పలువురు టీచర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలుపు ఓటములు ముఖ్యం కాదని, చాలా కష్ట పడి చదవాలని చెప్పారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. కె. జయరాజన్ మాట్లాడుతూ పిల్లల చూపించిన శ్రద్ధ, ఓపిక ను ప్రశంసిస్తూ ఇలాంటి కార్యక్రమాల వల్ల పిల్లలు యాంత్రిక జీవనం నుండి సాంప్రదాయక జీవితానికి దగ్గరైతారన్నారు.ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ జీన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్లు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పేదలకు ప్రజా పంపిణీలో 14 రకాల నిత్యవసరాల వస్తువులను సరఫరా చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి అన్నారు. శనివారం పట్టణంలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరుతూ చేపట్టినటువంటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని పెరిగిన ధరలతో సామాన్య ప్రజలు కొనలేని తినలేని స్థితికి ఉన్నదని పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రజలకు ప్రజా పంపిణీలో 14 రకాల వస్తువులను ఉచితంగా అందజేయాలని ప్రభుత్వాలు పెట్టుబడిదారులకనుగుణంగా విధానాలు తీసుకురావడం వల్ల పేదలపై అధికబరాలు పడుతున్నాయని ధరల పెరుగుదలతో సంపన్ను సంఖ్య పెరిగిపోతుందని పేదరికంలో పేద ప్రజల సంఖ్య మరింత పెరిగిపోతుందన్నారు. ప్రభుత్వాలు పేదల సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు కోసం ఐద్వా ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టి ప్రభుత్వానికి నివేదిక పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు పద్మ మనిషా, మంజుల, ఏకలవ్య, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌వి డైవర్షన్ పాలిటిక్స్

- సంక్రాంతి తర్వాత నల్లగొండ పట్టణంలో రైతు మహాధర్నా
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుంది అని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్, పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలోని కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో శనివారం జడ్పి మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి ల తో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..లగచర్ల, హైడ్రా, మూసి లాంటి అంశాల్లో ప్రజల పక్షాన కేటీఆర్ పోరాటాన్ని సహించలేక అక్రమ కేసులు పెడుతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసుల్లో ఇరికించల్ని చూస్తున్నారని. మాజీ ఎమ్మెల్యేలతో సహా కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేయాలనీ చుస్తునారు చెప్పారు. సమగ్ర శిక్ష సిబ్బంది, ఆశా వర్కర్స్, అంగన్ వాడి సిబ్బంది, ఆటో వర్కర్స్ సమస్యలు సర్కార్ కు పట్టడం లేదన్నారు. సోషల్ మీడియా లో ప్రభుత్వ వ్యతిరేక పోస్ట్ లు పెడితే కేసులు పెడుతున్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నపుడు సోషల్ మీడియా లో తప్పుడు ప్రకటనలను చేసింది ఇదే రేవంత్ రెడ్డి పార్టీ నేతలు కదా? అని. ప్రశ్నించారు.కలెక్టర్ల సదస్సులో నిన్న హెచ్చరించడం ఏంటీ... ఏడాది కాలంగా సీఎం పథకాలు అమలు చేశారు . అధికారులను భయభ్రాంతులకు గురి చేయడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. కేటీఆర్ పై కక్ష్య పూరితంగా కేసులు... రేవంత్ రెడ్డి జైలుకు పోయాడు కాబట్టి నిన్ను పంపుతా అన్నట్లుగానే వ్యవహరిస్తున్నారన్నారు. రేవంత్ సర్కార్. పరిపాలనపై దృష్టి పెట్టాలి... కానీ కేసులపై కాదు. అని హిత బోధ చేశారు.దేశంలోని తన విజన్ తో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి కేటీఆర్. అలాంటి కేటీఆర్ కోసమే అభిమానులు వస్తే తాజాగా కేసులు పెట్టడం దారుణం అన్నారు. ప్రజల దృష్టిని మల్లించేందుకు ఇలాంటి అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ కేటీఆర్ మీద ఈ ఫార్ములా కేసు, లగచర్ల ఇష్యూలోను ఇరికించాలని ప్రయత్నం జరుగుతుందన్నారు. ఇవన్నీ ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధం అవుతున్నారని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి కుటుంబ పాలన రాష్ట్రంలో సాగుతుంది. కుటుంబ పాలన తో ప్రజా ధనాన్ని దోచుకు తింటున్నారని అన్నారు..రుణమాఫి కాలేదు. మహిళలకు 2500 అడ్రెస్స్ లేవు. పెన్షన్స్ లేవు. రైతు భరోసా కు కోత పెట్టరు.పండించిన ధాన్యాన్ని కొనే దిక్కు లేదు.హాస్టల్స్ పిల్లలు చనిపోతే పట్టింపు లేదు.చంద్రబాబు, బీజేపీ కనుసన్నుల్లో పాలన సాగిస్తునారని పేర్కొన్నారు. నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి : మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతుందని. ఆరు గ్యారంటీ లు, 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ చేసిందేమి లేదన్నారు.మొదట రైతులకే వెన్నుపోటు పొడిచారు.. 2 లక్షల రుణమాఫీ, పంటలకు రూ. 15000 రైతు భరోసా, మూడు పంటలకు భరోసా, కౌలు రైతులకు కూడా భరోసా లాంటి ఎన్నో హామీలు ఇచ్చారు. కానీ నేటికీ వీటిలో ఏవీ కార్యరూపం దాల్చలేదన్నారు. ఎంపీ ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి దేవుళ్లపై ప్రమానం చేస్తూ అందరికీ రుణమాఫీ చేస్తా అని చెప్పి మాట మార్చారన్నారు. నల్లగొండ జిల్లాలో 30 శాతం మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. రుణమాఫీ, భరోసాపై ప్రభుత్వ తీరుపై పోరాటానికి బీఆర్ఎస్ సిద్ధమన్నారు. పండగ రద్దీ దృష్ట్యా, హైవే ట్రాఫిక్, పండగ వాతావరణం దృష్ట రేపటి మహా ధర్నా వాయిదా. వేస్తున్నట్లు ప్రకటించారు.. జెడ్పీ మాజీ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడుతామన్నారు. ప్రజా సమస్యలపై పోరాటంలో వెనకాడం.రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మా.ఈ చైర్మెన్ సైదిరెడ్డి, బీ ఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

త్రిఫ్ట్ ఫండ్ ప్రారంభించడం పట్ల హర్షం

నవతెలంగాణ-చండూరు



చేనేత కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని త్రిఫ్ట్ ఫండ్ పథకాన్ని తిరిగి ప్రారంభిస్తున్నందుకు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు అని చండూరు చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు అన్నారు. శనివారం సహకార సంఘం లో నిర్వహించిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడారు. చేనేత భరోసా కింద కార్మికులకు సంవత్సరానికి 24,000 ఇవ్వనున్నట్లు తెలిపారు, అలాగే జీవిత బీమా కింద వయసుతో ప్రమేయం లేకుండా జియో ట్యాగ్ కలిగిన కార్మికుడు మృతి చెందితే 5లక్షలు ప్రభుత్వం చెల్లించనున్నట్లు వివరించారు. అనంతరం కార్మికులంతా కలిసి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు రాపోలు లక్ష్మయ్య, కోశాధికారి రావిరాల ఓంకారం, డైరెక్టర్ చిట్టిపోలు వెంకటేశం,మేనేజర్ తిరందాసు బిక్షమయ్య, కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకటేశం, చేనేత పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు చెరుపల్లి కృష్ణ, గౌరవ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, జూలూరు వెంకటేశం, బొల్ల జనార్ధన్, సంగెపు శ్రీను, సంగెపు మల్లేశం, చిట్టిపోల్ అంజయ్య, చెరుపల్లి రాఘవేంద్ర, తిరందాసు ఆంజనేయులు, చెరుపల్లి నరేష్, దుస్స గణేష్, తిరందాసు నందు, గంజి వెంకటేశం, చెరుపల్లి రఘు, గుర్రం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా జమ్ము రమేష్

నవతెలంగాణ-శాలిగౌరారం

మండల కేంద్రానికి చెందిన తాజా మండల బిజెపి పార్టీ అధ్యక్షులు జమ్ము రమేష్ బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికయ్యారు. రమేష్ 4 పర్యాయాలు శాలిగౌరారం మండల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు గా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేశారు. అయన సేవలను గుర్తించిన పార్టీ అధిష్టానం జిల్లా కౌన్సిల్ మెంబర్ గా నియమించింది. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తన్నానారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
ఆదివారం | జనవరి 12, 2025 | www.navatelangana.com

వెంకయ్య మృతి బీఆర్ఎస్‌కు తీరని లోటు



నవతెలంగాణ-కోదాడటౌన్

కోదాడ మండలం రామలక్ష్మీపురం మాజీ సర్పంచ్ బెల్లంకొండ బ్రహ్మంగౌడ్ తండ్రి వెంకయ్య మృతి బాధాకరమని బీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం ఆ గ్రామంలో బ్రహ్మంగౌడ్ చిత్రపటానికి ఆయన పూలమాలలేసి నివాళులర్పించారు.వెంకయ్య కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట సొసైటీ మాజీ చైర్మెన్ ముత్తవరపు రమేష్, సర్పంచుల ఫోరం మండల మాజీ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, మండలప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్‌నాయుడు, మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు ఉద్దండు, మండల యూత్ అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు అంజిరెడ్డి, మండల నాయకులు అప్పారావు, వెంకటేశ్వర్లు,జిల్లా బోసుబాబు ఉన్నారు.

జీపీ కార్మికులకు నూతన వస్త్రాల వితరణ

నవతెలంగాణ-మఠంపల్లి



సంక్రాంతి సందర్భంగా కుమ్మరి కుంట్ల జగ్గయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు మాజీ ఎంపీపీ కుమ్మరికుంట్ల లక్ష్మి వెంకటనారాయణ శనివారం మండలంలోని చౌటపల్లి గ్రామపంచాయతీ కార్మికులకు నూతనవస్త్రాలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు మేడి దేవదానం,గుండెపంగు కృష్ణయ్య, గుండెపంగు శ్రీను ,మర్రి వెంకటేశ్వర్లు, గుండెపంగురవి,అమరబోయిన నాగరాజు, శ్రీవేణుగోపాల దేవాలయ చైర్మన్ సింగారపు సైదులు, దేవాలయ ఈవో నాగేళ్ల శంభిండ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు కొండేటి రామిరెడ్డి, మాజీ సర్పంచులు ఇరిగెల సీతారాంరెడ్డి,గుండెపంగు కృష్ణవేణి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఈనెల 25 నుండి 28 వరకు జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాల్సిందిగా జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్‌లో జరిగిన పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనేక కార్మిక పోరాటాలకు నిలయమైన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పార్టీ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్రంలో రైతులు, కార్మికులు, వ్యవసాయ కార్మిలు, మహిళలు, విద్యార్థులు, యువజనులు, చేతి వృత్తుదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనేక తీర్మానాలు జరుగుతాయని చెప్పారు. ఈ మహాసభ సందర్భంగా జనవరి 25న లక్షలాది మందితో భారీ బహిరంగ సభ



జరుగుతుందని ఈ సభకు పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. 10 ఏండ్ల బీజేపీ పాలన మహిళలకు, దళితులకు, బలహీన వర్గాలకు ముస్లిం మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. ఐక్యంగా ఉన్న దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలను బీజేపీ రెచ్చగొడుతుందన్నారు. కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. రుణమాఫీ నేటికీ పూర్తి కాలేదని, రైతు భరోసా నిధులు విడుదల చేయలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు ఏడాదికి 12,000 ఇస్తామని చెప్పిన హామీ అమలు నోచుకోలేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు గురించి రాష్ట్ర మహాసభలో చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. కాగా రాష్ట్ర మహాసభ ను పురస్కరించుకుని ఈనెల 20 నుండి 24 వరకు జిల్లా వ్యాప్తంగా జరిగే ఇంటింటికి సీపీఐ(ఎం)కు ప్రజలంతా సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, కోట గోపి పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయాలి

- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా

నవతెలంగాణ-తుంగతుర్తి

ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తర్వాత ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ తాడికొండ సీతయ్య అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మెయిన్ రోడ్ పై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి రాగానే అట్టి హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు. రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌కి తగిన బుద్ధి చెప్పడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్నారు. అంతకుముందు పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత ఏడాది కాలంగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మరోసారి మోసం చేసి స్థానిక ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి ముందుకు వస్తుందని అన్నారు.



ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామంటూ మరోసారి ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తుందని అన్నారు.రాబోయే స్థానిక ఎన్నికలలో బీఆర్ఎస్ శ్రేణులు ఐకమత్యంతో పనిచేసి తమ సత్తా ఏమిటో కాంగ్రెస్‌కి చూపించాలన్నారు. భువనగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దోషులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్,దొంగరి శ్రీనివాస్, మట్టిపల్లి శ్రీశైలం, గోపగారి శ్రీనివాస్,తడక మల్ల రవికుమార్, గోపగాని వెంకన్న, గాజుల యాదగిరి,కొండగడుపుల నాగయ్య, గునిగంటి యాదగిరి, మట్టిపెల్లి వెంకట్ పాల్గొన్నారు.

ఫేక్ పాస్ బుక్‌తో అక్రమంగా భూమి కబ్జా

- బాధితుడు గుండపనేని సుధాకర్ రావు

నవతెలంగాణ-సూర్యాపేట

కాంగ్రెస్‌కి చెందిన ప్రభుత్వ విప్ ఫేక్ పాస్ బుక్ తో డాక్యుమెంట్స్ సృష్టించి అక్రమంగా తన భూమిని కబ్జా చేశాడని స్థల యజమాని గుండపనేని సుధాకర్ రావు విమర్శించారు. శనివారం స్థానిక 60 ఫీట్ల రోడ్ లోని తన భూమి లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్లో 232 సర్వే నెంబర్‌లో 50 గుంటల భూమిని తాను 1990లో కొనుగోలు చేసినట్లు తెలిపారు. 2010 లో రిటైర్డ్ ఎమ్మార్వో సుందర్ జారీ చేసిన ఫేక్ పాస్బుక్‌తో అక్రమ డాక్యుమెంటేషన్ చేయించుకుని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచందర్ నాయక్ తమ భూమి పైకి వచ్చి ఆక్ర మించుకుంటు దౌర్జన్యం చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. సదరు పాసుబుక్కును రద్దు చేస్తూ నాటి ఉమ్మడి జిల్లా కలెక్టర్ శ్యామ్ రిజ్వీ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై 2016లో డాక్టర్ రామ్ చందర్ నాయక్ తమ భూమిపైకి రాగా ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు అయినట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ గా



కొనసాగుతున్నానని ఎవరి భూమియిన తాను కబ్జా చేయవచ్చని దురాలోచనతో తమ భూమి పైకి వచ్చాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సదరు ప్రజా ప్రతినిధి వారం రోజులుగా తమను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని అన్నారు. ఈ విషయమై తమ భూమిని అక్రమంగా కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్న డాక్టర్ రామచందర్ నాయక్ పై ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. సదరు భూమికి సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు తన పేర ఉన్నాయని కుమార్తె చదువు కోసం లోన్ కూడా తీసుకున్నట్లు వివరించారు. ప్రస్తుతం ఆ భూమి తనదంటూ రామచందర్ నాయక్ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడం అన్యాయమని పేర్కొన్నారు.

మంటగలిసిన మానవత్వం

- ఎస్ఆర్ఎస్పీ కాలువలో అప్పుడే పుట్టిన మగశిశువు మృతదేహం లభ్యం

నవతెలంగాణ-ఆత్మకూర్ ఎస్



అప్పుడే పుట్టిన శిశువుని మానవత్వం మరిచిన గుర్తు తెలియని వ్యక్తులు కాలువలో పడేసిన ఘటన శనివారం ఆత్మకూర్ ఎస్ మండలం నంద్యాల గూడెం ఎస్ఆర్ఎస్పీ కాలువ వద్ద చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన ప్రకారం శనివారం ఉదయం కాలువ వెంట ఉన్న పత్తి చేలకు క్రిమిసంహారక మందులు చల్లడానికి రైతులు వచ్చారు. వాటిలో కలపడానికి నీటి కోసం ఎస్ఆర్ఎస్పీ కాలువ వద్దకు వెళ్ళగా కాలువలో అప్పుడే చిన్నారి మృతదేహం నీటిపై తేలియాడుతుంది. అది గమనించిన రైతులు వెంటనే చిన్నారి మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే సంఘటనా స్థలానికి ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ చేరుకొని శిశు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

చేనేత అభయహస్తంతో నేతన్నలకు మేలు

- కదారి బిక్షం
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-సూర్యాపేట

168 కోట్లతో చేనేత అభయ హస్తం ద్వారా నేతన్నలకు పొదుపు, భద్రత, భరోసా పథకాలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలపడం హర్షనీయమని చేనేత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కదారి బిక్షం అన్నారు. శనివారం స్థానిక జిల్లా చేనేత సహకార సంఘంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని చేనేత, జౌళి కార్మికులకు ఈ అభయ హస్తం పథకం ద్వారా అభివృద్ధికి భరోసా కలుగుతుందన్నారు. నేతన్న పొదుపు నిధి కింద రూ.115 కోట్లు, నేతన్న భద్రతకు రూ.9 కోట్లు, నేతన్న భరోసాకు రూ.44 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఆమోదం తెలిపిన వెంటనే చేనేత ,జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు ఉత్తర్వులు జారీచేసి నేతన్నలకు ఇది సంక్రాంతి కానుక ఇచ్చారని కొనియాడారు. నేతన్నలకు అండగా ఉన్నామని మరోసారి నిరూపించారని తెలిపారు.చేనేత అభయ హస్తం పొదుపునిధి, భద్రత ,భరోసా మూడు పథకాలకు ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ,మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి ,జౌళి శాఖ ఉమ్మడి జిల్లా ఏడి ద్వారక్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .అలాగే జిల్లా చేనేత సహకార సంఘం శిథిలావస్థకు చేరుకుందని దీనిని పునర్నిర్మాణానికి మాజీ మంత్రి దామోదర్ రెడ్డి సహాయ సహకారాలతో పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి చిలువేరు నరసింహారావు, కోశాధికారి బాల్నే మల్లయ్య ఆ సంఘ నాయకులు నాగుల శ్రీనివాస్, ముశం హరి, యలగందుల సాయినేత, సంగిశెట్టి ఆంజనేయులు, మోత్కూరి, మధు ముషం వెంకట నారాయణ, రుద్ర దామోదర్, యలగందుల లక్ష్మయ్య జెల్ల శివాజీ ,సూరపల్లి మార్కండేయ ,భీమనపల్లి వెంకటేశ్వర్లు, జెల్లా సూర్యం తదితరులు పాల్గొన్నారు.

వేదాంత భజన మందిరంలో ఘనంగా కుడారై మహోత్సవం



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శనివారం స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి గోదాదేవిలకు నైవేద్యంగా వెన్నను సమర్పించే కుడారై మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా చల్లా లక్ష్మీకాంత్ శృతి దంపతులు ఆలయంలో జరిగిన పూజలో పాల్గొని108 కుడారై పాయసములను భక్తులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ రాచర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత మూడేండ్ల నుండి వేదాంత భజన మందిరంలో చల్లా లక్ష్మీకాంత్ ఆధ్వర్యంలో భక్తులకు కుడారై పాయసం అందిస్తున్నారని పేర్కొన్నారు. వారికి భగవంతుని ఆశీర్వాదం కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి నకరకంటి నాగరాజు, కోశాధికారి సోమ అశోక్, పబ్లిక్ క్లబ్ ఇసి మెంబర్ రాచకొండ శ్రీనివాస్, వాసవి క్లబ్ జెడ్ సి చల్లా లక్ష్మయ్య, శీలా శంకర్, చిత్తలూరి శ్రీధర్, చల్లా సత్య నారాయణ పాల్గొన్నారు.

వైభవంగా కూడారై ఉత్సవం

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని జ్ఞాన సరస్వతి దేవాలయంలో శనివారం ధనుర్మాసం ఉత్సవాల్లో భాగంగా కూడారై ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ గోదా రామానుజ అష్టోత్తరం పట్టణం చేశారు. తిరుప్పావై శ్రావ్యంగా పాటించారు. 108 పాయసం గిన్నెలతో శ్రీకృష్ణుడు గోపికలతో పాయసం ఆరగించిన వృత్తాంతాన్ని టీటీడీ ఆల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ తిరుప్పావై ప్రచారకులు శ్రీమాన్ ముడుంబా దామోదర చార్యులు వివరించారు పంచ వస్తువులు పూలు పండ్లు కూరగాయలతో అమ్మవారి విగ్రహాన్ని అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పొట్టు ముద్దు సోమలక్ష్మి, శ్రీలత అప్పారావు, జానకి చంద్రకళ, అర్చకులు పురుషోత్తమ శర్మ, ఉపేందర్, మమత తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ప్రధాన కార్యదర్శిగా రఘు నియామకం

నవతెలంగాణ-చివ్వెంల

లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళానాయకుల కవాతు సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా చివ్వెంల మండలానికి చెందిన తనను ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ మాదిగ, ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు అంజి మాదిగ నియమించినట్లు యాతాకుల రఘు ఓ ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు వర్గీకరణకు మద్దతుగా తీర్పు వెల్లడించి నెలలు గడుస్తున్నా రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ అమలు చేయలేకపోవడంతో మాదిగలు అన్ని ఉద్యోగ నియామకాలల్లో తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేయాలని ఫిబ్రవరి7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుకల కార్యక్రమం విజయవంతం చేయాలని అన్నారు. నాపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగిం చినందుకు రాష్ట్ర, జిల్లా భాద్యుల పిలుపును అందుకొని సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతను సక్రమంగా కొనసాగిస్తానని రఘు అన్నారు.

రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలం కేంద్రంలోని కల్లూరు గ్రామంలో రాష్ట్ర గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొనతం చిన్న వెంకటరెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు చలసాని శ్రీనివాసరావు, చలసాని రాజీవ్, హుజూర్‌నగర్ సీఐ చరమందరాజు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకుడు చలసాని శ్రీనివాసరావు మాట్లాడుతూ కల్లూరు గ్రామంలో నిర్వహించే కబడ్డీ పోటీలలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల నుండి కబడ్డీ క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆదివారం కబడ్డీ పోటీలను చూసి, క్రీడాకారులను ప్రోత్సహించడానికి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి నీటిపారుదల, పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి కల్లూరు గ్రామానికి వస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్‌నాయక్, లచ్చయ్య, రామారావు, పట్టయ్య, మాధవరావు, సత్యనారాయణ, భాస్కరరావు, జ్యోతి బాబు, సురేష్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నాగరాజు, వినోద్, హుస్సేన్, ప్రేమ్‌కుమార్, గురవయ్య, హరికృష్ణ, భార్గవ్, సతీష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధనుర్మాస ఉత్సవాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా స్థానిక అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం గుండా శ్రీనివాస్ జ్యోతి దంపతుల సౌజన్యంతో మహిళలచే సౌభాగ్యలక్ష్మి పూజను ఆలయ ప్రధానార్చకులు కృష్ణమాచార్యులు శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించి మహిళలకు దంపతులచే పూలు పండ్లు వాయనం ఇప్పించారు. అనంతరం సౌభాగ్యం లక్ష్మీ పూజ నిర్వాహకులు గుండా శ్రీనివాస్‌జ్యోతి దంపతులు భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మెన్ పోలిసెట్టి వెంకటేశ్వర్లు, గోదాసేవా తరంగిణి అధ్యక్షురాలు గుండా సుశీలమ్మ, వాసవి క్లబ్ మహిళ అధ్యక్షురాలు పోలిశెట్టి ఝాన్సీ, ఆలయ కార్యదర్శి సింగిరికొండ కరుణాకర్, పెద్దలు రామారావు ,కోటేశ్వర్‌రావు, మహిళా భక్తులు సుమతి, సత్యవతి,ఇందిరా, సావిత్రి, అలివేలు, కవిత, లక్ష్మీ ,జానకి, పారేపల్లి సరస్వతి పాల్గొన్నారు.

గోదాదేవికి ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మఠంపల్లి

మట్టపల్లి మహా క్షేత్రంలో ధనుర్మాస సందర్భంగా గోదాదేవి అమ్మవారికి ధనుర్మాస సందర్భంగా నిత్య పూజలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో అనుభవించుక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, చెన్నూరు విజయకుమార్, కార్య నిర్వహణ అధికారి సిరికొండ నవీన్ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు, బద్రినారాయణ చార్యులు, పద్మనా భచార్యులు పాల్గొన్నారు.

వైవి.రెడ్డి విజ్ఞాన కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-మునగాల

మండలంలోని ముకుందాపురం గ్రామంలో శనివారం పందిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైవిరెడ్డి విజ్ఞా న కేంద్రం జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవేటి రామారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో విజ్ఞాన కేంద్రాలు ఏర్పాటు చేయటం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో పందిరి ఫౌండేషన్ చైర్మెన్ పందిరి నాగిరెడ్డి, ఫౌండేషన్ సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, సలహా దారు సేకు శ్రీనివాస్‌రావు, టీపీసీసీ డెలిగేట్ చింత కుంట్ల లక్ష్మీ, నా రాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి, రాయపూడి చిన్ని, కాసర్ల కో టయ్య, కందుల కోటేశ్వరరావు, పాత్రికేయుడు హరికిషన్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునగాల

సంక్రాతి పండగ సందర్భంగా ఈ నెల13.14 మండల కేంద్రంలో నిర్వహించే ముగ్గుల పోటీలను జయప్రదం చేయాలని సామాజిక కార్యకర్త గంధం సైదులు శనివా రం ఒక ప్రకటన లో కోరారు.అమ్మ నాన్న ఫౌండేషన్ లకమారపు ర త్నమాల జ్ఞాపకార్థం ఆమె భర్త లకుమారపు ప్రసాద్ మండల స్థాయి ముగ్గుల పోటీలకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ పోటీల్లో మండల పరిసర ప్రాంత మహిళ సోదరీమణులందరూ హాజరై వి జయ వంతం చేయాలని కోరారు. విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు.

ముఖ్యమంత్రికి క్షీరాభిషేకం

నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని చేనేత కార్మికుల స్థితి గతులు మార్చి వారి జీవన ప్రమాణాలు పెంచే విధముగా నేతన్న పొదుపు పథకం, నేతన్న భరోసా, నేతన్న భద్రత లాంటి పథకాలు వచ్చే నెల ఫిబ్రవరి 1వ తారీకు నుండి అమలు చేయాలని జీఓ జారీ చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ తెలంగాణ చేనేత ఐక్య వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్‌లకు, చేనేత కమిషనర్ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు కృతజ్ఞతలు తెలియచేస్తూ తిరుమలగిరి చేనేత సహకార సంఘంలో మండల చేనేత కార్మికులు మహిళా కార్మికులు భారీ ఎత్తున హాజరై వారి చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భముగా చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి వంగరి బ్రహ్మం నేత మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన పథకాలు సమగ్రంగా వాడుకుని లబ్ధి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమం లో చేనేత ఐక్య వేదిక జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరి రాములు, దుస్స రామ్మూర్తి, మద్దూరి వెంకటయ్య, వంగరి సోమకృష్ణ, ఎనగందుల రవి, మద్దూరి శేఖర్,కొక్కుల సోమనర్సయ్య, వంగరి కోటయ్య,వీరబతిని మల్లయ్య, వంగరి పెద్ద సోమయ్య, వెంగలి పాండయ్య,అమృతం రాజు, వంగరి సోమయ్య, దుస్స సత్యనారాయణ, వెంగలి మధు, రాపోలు కొండయ్య, అక్కల ఉప్పలయ్య, మద్దూరి వెంకన్న, మహిళ కార్మికులు కల్యాణి, గీత, వెంకటమ్మ, ప్రమీల, నర్మద, భాగ్య, దీపిక, పద్మ, సుభద్రా, రాధిక, మధురమ్మ, జ్యోతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

దొంగ బంగారం పేరిట స్వర్ణకారులను పోలీసులు వేధించడం సరికాదు

నవతెలంగాణ-కోదాడటౌన్

స్వర్ణకారులు, వెండి బంగారం వ్యాపారస్తులపై పోలీసుల వేధింపులు సరైనది కాదు అని విశ్వకర్మ సంఘం రాష్ట్ర నాయకులు కొండోజు నరసింహచారి అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బులియన్ మర్చంట్ అసోసియేషన్ కార్యాలయంలో నిర్వహించిన విశ్వకర్మ చైతన్య సభలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్పొరేటు నగల షాపులు వచ్చి చిన్న వ్యాపారస్తులు స్వర్ణకారులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నా తరుణంలో ఎప్పుడో బ్రిటిష్ వారు పెట్టిన చట్టాలతో దొంగ బంగారం రికవరీ పేరిట పోలీసులు స్వర్ణకారులను, వ్యాపారస్తులను వేధించడం మానుకోవాలన్నారు. అనంతరం స్వర్ణకారులు బులియన్ మర్చంట్ అసోసియేషన్ నాయకులు ఐక్యత వర్ధిల్లాలంటూ చేతిలో చెయ్యేసి ఐక్యత చాటుతూ నినాదాలు చేశారు. ఈ సమావేశంలో స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు పోలోజు అంజి, బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు సుందరి వెంకటేశ్వర్లు, ఉప్పల శ్రీనివాసరావు, కోదాడ నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు డాక్టర్ అనంతరపు బ్రహ్మం, కందుకూరి ప్రదీప్, శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు చీరల పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ప్రముఖ వ్యాపారవేత్త రావులపల్లి ప్రసాద్ అరుణ దంపతులు అందజేసిన చీరలను శనివారం మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్ వైస్ చైర్మెన్ అలకసరితలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఆశా వర్కర్ల సేవలను గుర్తించి చీరలను పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కౌన్సిలర్ వేమూరి నాగవేణి మాజీ సర్పంచ్ కొనతం సత్యనారాయణరెడ్డి, న్యాయవాది సుంకరి ప్రదీప్తి, సుబ్బారావు, పూర్ణ, తిరుపతమ్మ, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-అర్వపల్లి

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలోని సూర్యానాయక్ తండాలో యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలను ఏర్పాటు చేశారు. శనివారం ఈ క్రీడా పోటీలను సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ధరూరి యోగానంద చార్యులు ప్రారంభోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అని రెడ్డి, రాజేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపాక సత్యం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసీర్ గౌడ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పెసర సతీష్ రెడ్డి, మాజీ సర్పంచ్ లునావత్ రవీందర్ నాయక్, సూర్య నాయక్ తండ గ్రామ శాఖ అధ్యక్షులు బాణావత్ రాజేష్ కుంటిగోర్ల శ్రీనివాస్ బాసపోల్ శ్రీనివాస్ బొరోజు ఉపేందర్ లునావత్ కిషన్ మూడవత్ వెంకన్న, సోమని పాల్గొన్నారు.

మండల అధ్యక్ష పదవి బీసీలకు అవకాశాలు కల్పించాలి

నవతెలంగాణ-నూతనకల్



కాంగ్రెస్ ప్రకటించిన బీసీ డిక్లరేషన్‌లో భాగంగా కాంగ్రెస్, ప్రజా ప్రతినిధుల పదవులలో బీసీలకు అవకాశాలు కల్పించాలని బీసీ సంఘం నాయకులు వీరబోయిన లింగయ్య యాదవ్ కాంగ్రెస్ రాష్ట్ర అధిష్టానాన్ని కోరారు. శనివారం మండల కేంద్రంలో మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతం కోసం నిరంతరం కష్టపడుతున్న బీసీ కార్యకర్తలను కాంగ్రెస్ గుర్తించి వారికి పదవులు ఇవ్వాలని కోరారు. మండలంలో ప్రభుత్వం ప్రకటించిన రిజర్వేషన్లు తప్ప కాంగ్రెస్ మండల అధ్యక్షులు గత 40 ఏండ్లుగా బీసీలకు అవకాశం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీ ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడుతున్న వారిని గుర్తించి ఈసారి మండల అధ్యక్ష పదవి బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు రాష్ట్ర జనాభాలో 50శాతం పైబడి ఉన్న బీసీలను జనాభా ప్రాతిపదికపై అవకాశం కల్పించి బీసీలకు న్యాయం తెలంగాణప్రదేశ్ కమిటీని కోరారు. లేనిపక్షంలో గాంధీభవన్ వందలాది మంది బీసీలతో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు వేల్పుల రఘు, సాయి, రాజేష్, గణేష్ పాల్గొన్నారు.

సరసమైన ధరలకు వస్త్రాలను విక్రయించాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలోని ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురుగా మెమ్స్ ఫేమస్ మెన్స్ నూతన బట్టల షాపును మాజీ మున్సిపల్ చైర్మెన్ దొంత గాని శ్రీనివాస్, వైస్‌చైర్మెన్ హరిబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాండెడ్ వస్త్రాల కొనుగోలుకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా హుజూర్‌నగర్‌లో షాపును ఏర్పాటు చేయటం సంతోషకరమన్నారు. వస్త్రాలను సామాన్యుడికి అందుబాటులో ఉండే విధంగా నిర్వాహకులు విక్రయించాలన్నారు. లాభాలపై దృష్టి కాకుండా సేవా దృక్పథంతో విక్రయించారన్నారు. ఈ కార్యక్రమంలో 25 వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ అభ్యర్థి సులువా చంద్రశేఖర్, దగ్గుపాటి బాబురావు, రెడపంగు రాము, కస్తల సైదులు, రవీందర్, పారా సాయి, పిల్లి శివ పాల్గొన్నారు.

క్రికెట్ క్రీడలు ప్రారంభం

నవతెలంగాణ-మద్దిరాల

మండలంలోని పోలుమల్లలో పోలుమల్ల ప్రీమియర్ లీగ్ పేరుతో క్రికెట్ క్రీడలు ప్రారంభమయ్యాయి. క్రీడాకారులకు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏలేటి శ్యాంరెడ్డి, ప్రవీణ్‌రెడ్డి తండ్రి వీరారెడ్డి జ్ఞాపకార్థంగా సుమారు 190 టీ షర్ట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు భూతం ఉపేందర్, జటంగి ప్రవీణ్, పాలకూరి ఉమేష్ , జటంగి శ్రవణ్, భూతం సాగర్, పరాల సతీష్, ఆకుల మహేష్, మెంటపైన రామకృష్ణ, ఆకుల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలు పత్రికలు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలు పత్రికలని , ప్రజా సమస్యల పరిష్కారంలో నవతెలంగాణ పత్రిక ముందు వరుసలో ఉంటుందని ఎస్ ఐ రజినీకర్ తెలిపారు . ఆలేరు మండల కేంద్రంలో శనివారం నవ తెలంగాణ దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమార స్వామితో కలిసి 2025 వ సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రజా సమస్యలపై వార్తలను సేకరిస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి ,అధికారులకు అను సంధానంగా నిలుస్తూ చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని తెలియజేశారు.నవతెలంగాణ యజమాన్యానికి ,రిపోర్టర్లకు, సిబ్బందికి ,ప్రజలకు, పాఠకులకు నూతన సంవత్సర, బోగి,సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, క్రాంతి ,నరేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయస్థాయికి ఎంపిక




నవతెలంగాణ-తుర్కపల్లి

జాతీయ యువజనోత్సవం 2025 లో భాగంగా తుర్కపల్లి మండల మోడల్‌స్కూల్ విద్యార్థులు సైన్స్ ఎగ్జిబిషన్ జాతీయస్థాయికి ఎంపికయ్యారు.వ్యవసాయ సాంకేతికత సామర్థ్యాన్ని ప్రదర్శించి చోటే ప్యాకెట్,బడా ధమాకా నానోట్రాక్టర్ యొక్క భావనలను విద్యార్థులు వివరించారు.పదవ తరగతి చెందిన విద్యార్థులు బానోత్ తరుణ్, లూనావత్ అఖిల్‌కు గైడ్స్ టీచరుగా కోట నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో శనివారం ఢిల్లీలో వారి ప్రయోగాన్ని ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంబటి శోభారాణి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, సహా విద్యార్థులు అభినందించారు.

వడ్డే ఓబన్న వీరోచిత పోరాటాన్ని భావితరాలకు చాటి చెప్పాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

స్వాతంత్ర్య పోరాటంలో వడ్డే ఓబన్న వీరోచిత పోరాటాన్ని భావితరాలకు చాటి చెప్పాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు.శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వడ్డే ఓబన్న 218 వ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ ఓబన్న 1840 సంవత్సరంలో ఈస్ట్ ఇండియా కంపెనీ ప్రవేశపెట్టిన భూమి శిస్తు విధానం వ్యతిరేకంగా ఉయ్యాలవాడ నర్సింహారెడ్డి



భువనగిరిలో..

బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఉద్యమాన్ని లేవదీశారన్నారు. ఈ ఉద్యమానికి ఓబన్న చిన్నసన్నకారు,మధ్యతరగతి రైతులను సంచారజాతుల వారితో సుమారు పదివేల మందిని కూడగట్టి బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పేదరైతులపక్షాన నిలబడి వీరోచిత పోరాటం చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, జిల్లా స్థానికసంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జెడ్పీ సీఈఓ శోభారాణి ,ఆర్డీఓలు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమఅధికారి యాదయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

రామన్నపేట: భారత స్వాతంత్రోద్యమంలో కీలక పాత్ర పోషించి జాతి ఉనికిని చాటుకున్న గొప్ప వ్యక్తి వడ్డె ఓబన్న అని రామన్నపేట వడ్డెర సంఘం నాయకులు అన్నారు.వడ్డే ఓబన్న జయంతిని పురస్కరించుకొని శనివారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో ఆ సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళు లర్పించారు. వడ్డెర హక్కుల సాధనకై ఆయన్ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పల్లపు దుర్గయ్య, దండుగుల సమ్మయ్య, గొలుసుల ప్రసాద్, పల్లపురవి, దండుగులశివరంజన్, శివరాత్రి సమ్మయ్య, గండికోట రాములు, దండుగులరాములు, శివరాత్రి రాజు, గొలుసుల రాజు, రాపోలు ఉపేందర్, పల్లపు అంజయ్య, తన్నీరు కృష్ణారావు, తన్నీరు దుర్గాప్రసాద్, గుంజేయాదగిరి, గుంజే గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గుల పోటీలో పాల్గొనాలి

నవతెలంగాణ-రామన్నపేట

ముగ్గులు గృహిణులల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయని సంక్రాంతి ముగ్గుల పోటీ నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కందుల హనుమంతు, మునికుంట్ల లెనిన్ అన్నారు. రామన్నపేట ఐద్వా, డీవైఎఫ్ఐ,సీపీఐ(ఎం) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఈ నెల 13న నిర్వహించే ముగ్గులపోటీల కరపత్రాన్ని శనివారం మండలకేంద్రంలోని సుభాష్‌సెంటర్‌లో విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నిర్వహించే ముగ్గుల పోటీలో మహిళలు, యువతులు అధికసంఖ్యలో పాల్గొనాలని పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించుటకు ముగ్గులు దోహదపడతాయని వారన్నారు. రామన్నపేట మండల స్థాయిలో నిర్వహించే ఈ ముగ్గులపోటీలో గెలుపొందిన వారికీ మొదటి బహుమతి రూ. 5016, రెండవ బహుమతి రూ.3,016, మూడవ బహుమతి రూ.2,016 అందజేయనున్నామన్నారు. పాల్గొన్న ప్రతీ మహిళకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని తెలిపారు. కరపత్రం విడుదల చేసిన వారిలో పల్లె సత్యం, బోళ్ల వెంకన్న గంజిఅశోక్, అప్పంసంతోష్, పాల్వంచప్రతాప్, కుందూరు వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-భువనగిరి

చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎనుముల రేవంత్‌రెడ్డి చేనేత కార్మికుల కోసం నేతన్న అభయ హస్తం పథకం, నేతన్న భరోసా, నేతన్న భద్రత పథకాలు ప్రవేశపెట్టినందుకు గాను రూ. 168 కోట్లు 2025వ సంవత్సరానికి సంక్రాంతి పండుగ కానుక సందర్భంగా నిధులు విడుదల చేసినందుకు మా భువనగిరి చేనేత పారిశ్రామిక సహకార సంఘంలో సంఘ అధ్యక్షులు గర్దాసు బాలయ్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్మికులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ స్వీట్లు పంపిణీ చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి ఎలగందుల కరుణాకర్, సంఘం డైరెక్టర్లు అందే కృష్ణ, ఏలే నరసింహ, కస్తూరి శ్రీనివాస్, శ్రీరామదాసు బాలయ్య కూరపాటి భద్రమ్మ, సంఘం కార్యకర్త బత్రింకల రమేష్, సంఘం సభ్యులు ఎలగందుల సత్యనారాయణ, రచ్చ నాగయ్య, గర్దాసు కిష్టయ్య, తీరం దాసు దానయ్య, గర్దాస్ నరసింహ, గర్దాసు లలిత పాల్గొన్నారు.

గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నూతన కాలమానిని ఆవిష్కరణ

నవతెలంగాణ-రాజపేట

రాజపేట ఎమ్మార్సీ వద్ద తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం 2025 సంవత్సర కాలమానిని (క్యాలెండర్)ను ఎంఈఓ చందా రమేష్, గెజిటెడ్ హెచ్‌ఎం, మండల కన్వీనర్ ఎం.శశికుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మనోజ్‌కుమార్, జిల్ల ప్రభాకర్, ఎం.శ్రీనివాస్‌రెడ్డి, వసంత, కిరణ్మయి, జి.కోటిరెడ్డి, విజయలక్ష్మి, శ్రీ శ్రీనివాసులు, శోభ, జయంత తదితరులు పాల్గొన్నారు.

'శాంతినికేతన్'లో సంక్రాంతి సంబురాలు

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



మున్సిపల్ పట్టణకేంద్రంలోని శాంతినికేతన్ స్కూల్‌లో శనివారం తెలుగు ప్రజల సంస్కృతిలో సంప్ర దాయమైన సంక్రాంతి పండుగ వేడుకలో భాగంగా భోగి పండుగ, బొమ్మలు, భోగి మంటలు ,సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు సంక్రాంతి ప్రత్యేకంగా హరిదాసు,చిన్నారులు వేషధారణ పలువుర్ని ఆకట్టుకున్నాయి.విద్యార్థులు గ్రామీణ వాతావరణాన్ని తలపించేలా ఇంటి నిర్మాణం గంగిరెద్దు బొమ్మలు భోగి మంటలు ముగ్గులు ఆకర్షణంగా నిలిచాయన్నారు.గాలిపటాలు ఎగురవేశారు. పాఠశాల కరస్పాండెంట్ ఎడ్ల తిరుమల్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలన్నారు. ప్రతిభ కనబరిచిన.విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.ఉపాధ్యాయులు సీహెచ్.సుధా, కె.లలిత, సంధ్య, రవళి, శారద,రమ్య, అనూష,విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి తెలంగాణ చేనేత అభయహస్తం పథకం ఆమోదించడం పట్ల శనివారం పట్టణకేంద్రంలోని బీసీ కాలనీలో చేనేత, అనుబంధ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కర్నాటి జనార్ధన్ మాట్లాడారు. చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎంతో కృషిచేస్తున్నారని సంతోషం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకి రవికుమార్, సభ్యులు బాల్యం అనిల్, బోగ వెంకటేశం, వనం వైకుంఠం, పెండెం పురుషోత్తం పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్: చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం,స్వాములవారి లింగోటం చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో చేనేత కార్మికులు సీఎం రేవంత్‌రెడ్డి, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల చిత్రపటాలకు గడ్డం జయశంకర్ ,జెల్లా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో చేనేత సహకార సంఘం ఎదుట పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గర్రం వెంకటేశం, మాజీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

రామన్నపేట: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేనేత అభయాస్తం పథకాన్ని ప్రారంభించి, నిధులు విడుదల చేసిన సందర్భంగా మండలంలోని సిరిపురం గ్రామ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి చేనేత వృత్తిదారులు, కార్మికులు పాలాభిషేకం నిర్వహి ంచారు. చేనేత అభయహస్తంలో భాగంగా మూడు పథకాలు చేనేతలకు వర్తించనుండడంతో హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్స్, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, సిరిగి రెడ్డి నర్సిరెడ్డి, రాపోలు రమేష్, అప్పం గోయల్, యాదగిరి, చేనేత కార్మికులు, వృత్తిదారులు తదితరులు ఉన్నారు.



రామన్నపేటలో..

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నాం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఖండిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ తెలిపారు.శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.భువనగిరి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంపై కార్యకర్తలు దాడి చేయడాన్ని ఖండించి మాట్లాడారు.రాజకీయాల్లో విమర్శ, ప్రతి విమర్శలు సహజమన్నారు.ఆయా సందర్భాలలో పాలకులు చేస్తున్న పనులపై విమర్శలు చేస్తుంటారని.. ఆ సందర్భంలో ఏమన్నా తప్పు పదాలు మాట్లాడితే తప్పును ఎత్తిచూపేలా ఉండాలే కానీ దాడులు చేసి గాయపరిచేలా ఉండకూడదని సూచించారు.రాజ్యాంగంలోని హక్కులను అందరూ గౌరవించాలని, భౌతికదాడులకు పూనుకోవడం సమంజసం కాదని తెలిపారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం, సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని తెలియజేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం, దాసరి పాండు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికుల పెండింగ్ ఎక్స్‌గ్రేషియాలను చెల్లించాలి



- కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు


నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కింద పడి తీవ్ర గాయాలతో మంచాన పడి భవిష్యత్తులో వృత్తి చేయలేని పరిస్థితిలో ఉన్న గీత కార్మిక కుటుంబాలకు. వృత్తి చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న రూ.2.87కోట్లను ప్రభుత్వం వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలకు చెల్లించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి బోలగాని జయరాములు కోరారు. శనివారం స్థానిక వృత్తిదారులభవన్‌లో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు రాగీర్ కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేతివృత్తులలో అత్యంత ప్రమాదకరమైన వృత్తి కల్లుగీత వృత్తి అన్నారు.ఈ వృతి ప్రమాదం అని తెలిసినా కల్లుగీత కార్మికులు తమ జీవనోపాధి కోసం గత్యంతరం లేని పరిస్థితులలో కల్లుగీత వృత్తిలో కొనసాగుతున్నారన్నారు. వృత్తి చేస్తున్న సందర్భంలో జిల్లాలో ప్రమాదవశాత్తు తాటి చెట్ల పై నుండి కింద పడి తీవ్ర గాయాల పాలైన పర్మినెంట్ డిజబిలిటి కుటుంబాలు 38,మృతి చెందిన కుటుంబాలు 17 .తాత్కాలిక డిజబిలిటీ కార్మికులు 26 మంది చాలా దీనావస్థలో ఉన్నారన్నారు. వారికి ఎక్స్‌గ్రేషియాలు రూ.2.80 కోట్లు మంజూరై ఏడాదవుతున్నా ఇప్పటివరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదన్నారు. ఆయా కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా డబ్బులు అందలేదని, దానితో అట్టి కుటుంబాలు తీవ్ర అవస్థలు పడుతున్నాయన్నారు.రక్షణ కిట్లను అందజేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా నిధుల మంజూరులో జాప్యం చేస్తే ఈనెల 20వ తేదీన కలెక్టరేట్ ముందు ఎక్స్‌గ్రేషియా బాధితులతో నిరసన కార్యక్రమం పెద్దఎత్తున చేపడతామని తెలిపారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నెమిలె మహేందర్‌గౌడ్, గాజుల ఆంజనేయులు, గుండ్లపల్లి వెంకటేష్‌గౌడ్, కొక్కొండ లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శులు అంతటిఅశోక్, బత్తినిభిక్షం, పులిభిక్షం, చెరుకు మల్లేశం పాల్గొన్నారు.

కనీస పెన్షన్ రూ.5వేలకు పెంపు కోసం దేశ వ్యాప్త ఉద్యమం

- ఫిబ్రవరి 10న చలో ఢిల్లీ మహాధర్నా
- ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి



కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కనీస పెన్షన్ రూ.300 నుండి రూ.5వేలకు పెంచాలని, ప్రతివికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డు, ఉపాధిహామీ చట్టంలో జాబ్ కార్డు ఇచ్చి 200 రోజులు పనిదినాలు కల్పించాలని దేశవ్యాప్త ఉద్యమం చేస్తున్నామని, ఫిబ్రవరి 10న వేలాది మంది వికలాంగులతో ఛలో ఢిల్లీ-వికలాంగుల మహాధర్నా నిర్వహిస్తున్నామని ఎన్‌పీఆర్డీ జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్ అన్నారు.శనివారం మండలకేంద్రంలో అందుకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు.అనంతరం మాట్లాడుతూ దేశంలో 2011 నుండి పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా కేవలం రూ.300 మాత్రమే చెల్లిస్తుందన్నారు.నిత్యావసర సరకుల ధరలు 300 రేట్లు పెరిగినవి. కానీ పెన్షన్స్ మాత్రం పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు.ధరల పెరుగుదల సూచికి పెన్షన్స్ అనుసంధానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి ఏర్పుల శివయ్య కోట రామచంద్రారెడ్డి, పోచంపల్లి మండలఅధ్యక్షులు ముదిగొండ రాములు, పోచంపల్లి టౌన్ అధ్యక్షులు అందె శేకర్, పోచంపల్లి టౌన్ కోశాధికారి చెరుకు ఆనంద్, డబ్బికార్ అశోక్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



ఉపాధ్యాయినులు, మహిళలు అధిక సంఖ్యలో

క్రీడలు స్నేహభావాన్ని పెంపొంది స్తాయని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గులపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ పోటీల్లో పాల్గొని సంస్కృతి, సాంప్రదాయాలు ఉట్టి పడే విధంగా రంగురంగులతో అందమైన భారీ రంగ వల్లులను అలంకరించారు. ముగ్గుల విశిష్టతను విద్యాసంస్థల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల వివరించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విజేతలకు చైర్మన్ వెన్‌రెడ్డి రాజు నగదుతోపాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, పాఠశాల చైర్మన్ కేవీబీ.కృష్ణారావు, కౌన్సిలర్లు కాసర్ల మంజుల, కామిశెట్టి శైలజ, ఉపాధ్యాయినులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడలను పోత్సహించాలి

- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శిగడ్డం వెంకటేష్

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించి గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ఎంపిక చేసి ఉన్నత స్థాయి క్రీడలకు ఎదిగే విధంగా ప్రోత్సహించాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ అన్నారు.శనివారం చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామంలో సంక్రాంతి క్రీడోత్సవాల సందర్భంగా వాలీబాల్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం పేరుకు గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసి కనీసం క్రీడాసామగ్రిని, అట్టి మైదానాల్లో ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.కోట్ల రూపాయలు క్రీడా మైదానాల పేరుతో ఖర్చుచేసి గ్రామీణ స్థాయి యువతకు ఉపయోగం లేకుండా పోయిందని అన్నారు. గ్రామాల్లో అనేకమంది నైపుణ్యం కలిగిన యువత ఉన్నారనీ,వారికి గత ప్రభుత్వం నుంచి కనీసం ప్రోత్సాహం లేక వెనుకపడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంతంగి గ్రామ మాజీ సర్పంచ్ చీర్క సంజీవరెడ్డి, డీవైఎఫ్ఐ గ్రామ శాఖ గైడర్ కడగంచి రాజేష్,మాజీ నాయకులు బోయ యాదయ్య,మదర్,రొడ్డ భగత్ సింగ్,నేరడి మహేష్,నక్క లింగస్వామి,రొడ్డ శివకుమార్,చేకూరి రమేష్, డీవైఎఫ్ఐ ల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్ మండల కార్యదర్శి గుడ్డేటి సుర్జిత్ మండల అధ్యక్షులు బత్రి రాజ్ ఎరియర్, గ్రామ శాఖ కార్యదర్శి సుక్క శ్రీకాంత్ అధ్యక్షులు రొడ్డ శ్రీకాంత్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు నక్క నాగరాజ్ ఉపాధ్యక్షులు బోయ సాయి కిరణ్, బోయ పృథ్వీరాజ్, గ్రామ శాఖ కార్యదర్శి బోయ నగేష్, సభ్యులు సుక్క రాహుల్,బండి వెంకటేష్, బత్రి సాయికుమార్,బోయ లింగస్వామి, సైదులు,సన్నీ,శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఎల్ అండ్‌టీ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మెన్ సుబ్రహ్మణ్యన్ సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులను ఉద్దేశించి, వారి పని గంటల గురించి ప్రస్తావిస్తూ, వారి మనోభావాలను దెబ్బతీస్తూ, ఉద్యోగస్తుల భార్యా పిల్లల గురించి అసభ్యకరంగా మాట్లాడడం చాలా బాధాకరమని, వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఏంటి వేసి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్‌కుమార్ చేశారు.శనివారం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ఉద్యోగి అయినా, కార్మికుడైన తమ భార్యాపిల్లల కోసం కంపెనీల లో కష్టపడతారన్నారు.యాజమాన్యాలు, సంస్థలు పెట్టుబడి పెట్టి ఉద్యోగుల శ్రమపై, కార్మికుల కష్టంపై, లాభాలు గడిస్తాయని గుర్తు చేశారు.కానీ ఉద్యోగస్తులు, కార్మికులు తాము పనిచేస్తున్న సంస్థలు, కంపెనీలు, చల్లగా ఉండాలని లాభాల్లో నడవాలని, ఆ సంస్థ, ఆ కంపెనీ, బాగుంటేనే వారికి సరైన జీతభత్యాలు సకాలంలో అందుతాయని పేర్కొన్నారు. అలాంటి ఉద్యోగుల పైన, సంస్థ చైర్మెన్ చేసిన వ్యాఖ్యలను ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

వడ్డే ఓబన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

వడ్డే ఓబన్న జయంతి కాంగ్రెస్ అధికారికంగా నిర్వహించడం వడ్డెర జాతికి గర్వకారణంగా ఉందని వడ్డెర వృత్తిదారుల సంఘం చౌటుప్పల్ మండల నాయకులు బోదాసు నరేష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వడ్డెరుల ఆత్మగౌరవం కోసం స్వతంత్ర సమరయోధుడు అయినటువంటి వడ్డే ఓబన్న 218వ జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ రవీంద్రభారతిలో అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య సేవలు అభినందనీయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



వ్యాయామ ఉపాధ్యాయులు పూల నాగయ్య సేవలు అభినందనీయమని పీఆర్టీయూ రాష్ట్ర నాయకులు మంద సోమరాజు అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో శనివారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇటీవల వ్యాయామ ఉపాధ్యాయుడిగా ఉద్యోగవిరమణ చేసిన పూల నాగయ్య వీడుకోలు, అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూల నాగయ్య క్రీడల,సాంఘిక సాంస్కృతిక విషయాలలో వ్యాయామ పాధ్యాయునిగా పేరు తెచ్చుకున్నాడని కొనియాడారు. ఉపాధ్యాయినిగా మాతో ఇన్ని రోజులు గడిపిన జ్ఞాపకాలను నెమరేసుకున్నారు. పాఠశాల విద్యార్థులచే సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి నాగయ్య దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమానికి డి.మంజుల, పోరెడ్డిరంగయ్య, వి.వెంకటేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారం కోల్పోవడంతో పెల్లుబికిన అహంకారం

నవతెలంగాణ-మోటకొండూరు

అధికారం కోల్పోవడంతో బీఆర్ఎస్ నాయకులకు అహంకారం పెరిగిపోవడంతో పాటు ఇష్టారీతిన మాట్లాడుతున్నారని యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు అన్నారు.బీఆర్ఎస్ నాయకుడు మాట్లాడిన తీరు, వ్యవహార శైలి చూస్తుంటే బీఆర్ఎస్ నామరూపాలు లేకుండా పోతుందన్న అనుమానం ప్రజల్లో కలుగుతుందన్నారు. బీసీ నాయకుడు గెలిస్తే తట్టుకోలేని కొంత మంది బీఆర్ఎస్ నాయకులు దొరల పంచన చేరి పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని ఆరోపించారు.పదేండ్లలో గుక్కెడు చుక్క నీరు తేలేదని ఎన్నడూ నిండని మన చెరువులోకి గోదావరి నీటిని ఏడాది పాలనలో తీసుకువచ్చి అన్నదాతల కళ్లలో ఆనందాన్ని నింపిన అపర భగీరథుడు ప్రభుత్వవిప్ బీర్ల ఐలయ్య అన్నారు.అలాంటి జలప్రదాతపై మాట్లాడితే గంగమ్మ ఆగ్రహానికి గురై గంగలోకలిసిపోతారన్నారు.కబడ్దార్ కాంగ్రెస్ కార్యకర్తలను రెచ్చగొడితే ఊరుకోబోమని హెచ్చరించారు.

ఒగ్గు కళాకారుల క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వవిప్

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

తెలంగాణ రాష్ట్ర ఒగ్గు బీర్ల కళాకారులు సంక్షేమ సంఘం క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆవిష్కరించారు. జనగాం జిల్లా ఒగ్గు బీర్ల కళాకారుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో నిర్వహించారు.



ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం క్యామ మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను ఒగ్గు కళాకారుల డోళ్లతో ఘనస్వాగతం పలికారు.అనంతరం ఒగ్గు కళాకారుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

చందనలో బోగి, సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చందన పాఠ శాలలో శనివారం బోగి, సంక్రాంతి సందర్భంగా ఉపాధ్యాయురాళ్ల,విద్యా ర్థులు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోగి మంటలను ప్రిన్సిపాల్ అవ్వారు రామేశ్వరి వెలిగించారు. పాఠశాల ఆవరణమంతా చక్కటి రంగులతో రంగవల్లులు తీర్చిదిద్దారు. బోగి మంటల చుట్టూ ఉపాధ్యాయినులు, విద్యార్థినులు ఆడిపాడారు. చిన్నారులకు బోగిపండ్లు పోశారు. ముగ్గులు, గాలిపటాలు ఎగురవేసే పోటీలు నిర్వహించారు. హరిదాసులు, గంగిరెద్దుల వేషధారణలో విద్యార్థులు పలువురిని అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన విజేతలకు ప్రిన్సిపాల్ రామేశ్వరి బహుమతులు ప్రదానంచేశారు. అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినులు కె.స్వప్న, పద్మ, గీత, రేణుక, జి.స్వప్న, అర్చన, జగదీశ్వరి, కవిత, రమ, శ్రీలత, లావణ్య, దీప పాల్గొన్నారు.

రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం పథకం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రాష్ట్ర ప్రభుత్వం చేనేత, మరమగ్గాల కార్మికులు, అనుబంధ కార్మికుల సంక్షేమం కోసం రూ. 168 కోట్లతో చేనేత అభయహస్తంలో భాగంగా నేతన్న పొదుపు నిధి, నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలను అమలు చేసేందుకు నిర్ణయించడం జరిగిందని చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి కామిల్ శనివారం తెలిపారు.నేతన్న పొదుపు, చేనేత, మరమగ్గాల కార్మికులకు నేతన్న పొదుపు పథకం యొక్క కాలపరిమితి 36 నెలల నుంచి 24 నెలలకు తగ్గించామన్నారు. చేనేత కార్మికులు తమ యొక్క వేతనంలో 8శాతం జమ చేస్తే, ప్రభుత్వ వాటా 16శాతం జమ చేస్తామన్నారు. నేతన్న భద్రతా... చేనేత , మరమగ్గాల కార్మికులకు నేతన్న భద్రత కింద కార్మికుడు ఏదైనా కారణం చేత మరణించిన వారి నామినీకి రూ. 5 లక్షలు విడుదల చేయడం జరిగినదని, వృత్తిలో ఉండి వయసుతో సంబంధం లేకుండా ఉన్న కార్మికులకు అమలు చేయడం జరుగుతుందన్నారు.నేతన్న భరోసా.... ద్వారా చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ.18000, చేనేత అనుబంధ కార్మికుల రూ.6000 చొప్పున ప్రతి సంవత్సరం అందిస్తున్నామని తెలిపారు.చేనేత అభయహస్తం పథకం అమలుకు నిర్ణయించడం పట్ల జిల్లాలోని చేనేత సంఘాల నేతలు, కార్మికులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు చేసుకున్నారని తెలిపారు.

సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన కిషోర్‌రెడ్డి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎన్.కిషోర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నియమించడంతో శనివారం ఆ సంస్థ చైర్మెన్ నారా కిషోర్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి కలిసి కృతజ్ఞతలు తెలియచేసి శాలువాతో సత్కరించి సంస్థ అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే శ్రీ మేడిపల్లి సత్యం, వై ఎన్ . చ క్ర వ ర్తి ఉన్నారు.



4
నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
ఆదివారం | జనవరి 12, 2025 | www.navatelangana.com

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం



నవతెలంగాణ-బొమ్మలరామారం

ప్రతి ఒక్కరు విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను ఎంపిక చేసుకొని,క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకొని,భవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలవాలని మాతృశ్రీ గ్రామర్ హై స్కూల్ ప్రిన్సిపాల్ మమ్ముడి శ్రీశైలం అన్నారు.శనివారం పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు బోధన చేసిన విధానం పలువురిని ఆకట్టుకుంది.విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే,ఉపాధ్యాయ వృత్తి పట్ల గౌరవం పెంచడం కోసమే స్వపరిపాలన దినోత్సవం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా డీఈవోగా దిలీప్,ఎంఈఓ శ్రీశాంత్,కరస్పాండెంట్ ఉదయ్,హెచ్ఎంగా ప్రణయ్ వర్ధన్ మరికొందరు విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, జమున తదితరులు పాల్గొన్నారు.

విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో సంక్రాంతి వేడుకలు

నవతెలంగాణ-తుర్కపల్లి



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్‌లో సాంస్కృతిక దైనందిన కార్యక్రమాల్లో భాగంగా శనివారం విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ కౌసల్య దశరథ మాట్లాడుతూ సంక్రాంతి పండుగను విద్యార్థులు,తల్లిదండ్రులు ఆనందోత్సాహల తో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ప్రతిమ,ప్రిన్సిపాల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి,రాధ, శిరీష, శైలజ,రాజేశ్వరి, లావణ్య కల్పన,జికియ,విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షేమపథకాలను అమలు చేసేందుకు జాబితా తయారు చేయాలి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను, రేషన్ కార్డు వంటి పథకాలు పారదర్శకంగా సమర్ధవంతంగా అమలు చేసేందుకు జాబితా తయారు చేసి ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ హనుమంతరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి సంక్షేమ పథకాల పై రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ గంగాధర్‌తోకలిసి పథకాల అమలుపై సంబధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, నిరుపేద కుటుంబాల అభివృద్ధి కోసం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, రేషన్ కార్డు వంటి ప్యూరిఫికేషన్ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని



సూచించారు. రైతు భరోసా పథకంలో అర్హులైన రైతుల వివరాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి , లబ్ధిదారుల పేర్లను జాబితాలో చేర్చాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించడానికి అవసరమైన జాబితాను సిద్ధం చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయించే ప్రక్రియను కూడా వేగవంతం చేయాలన్నారు. ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న రేషన్ కార్డుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ప్యూరిఫికేషన్ ప్రక్రియ 15 వ తేదీ నుంచి ధ్రువీకరణ ప్రక్రియ ప్రారంభించి,16వ నుండి 20వ తేదీ వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. 21వ నుంచి 24వ తేదీ వరకు గ్రామ సభలు నిర్వహించి, పథకాల మీద సాటింపు వేయాలన్నారు.తుది జాబితా ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ శోభారాణి,భువనగిరి, చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారులు కృష్ణారెడ్డి, శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారి గోపాల్,జిల్లా పంచాయతీ అధికారి సునంధ, ఏడీఏ,ఆర్.ఐ లు,మండల వ్యవసాయ శాఖ అధికారులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్



కారు బైకు ఢీకొని వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని అక్కంపల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఎస్సై యుగంధర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని అక్కంపల్లికి చెందిన నారి మల్లయ్య(65) వ్యవసాయం జీవనం సాగిస్తున్నాడు.శనివారం ఉదయం ఇంటి నుండి తన టీవీఎస్ మొఫెడ్‌పై వ్యవసాయ బావివద్దకు వెళ్తుండగా గ్రామ సమీపంలోని స్టేజి వద్ద భువనగిరి చిట్యాల రోడ్డుపైకి వస్తుండగా భువనగిరి నుండి వలిగొండ వైపు వేగంగా వస్తున్న కారు మొఫెడ్ బైకును వెనుకనుండి ఢీకొట్టడంతో తలకు కాలుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టరం నిమిత్తం రామన్నపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు.మృతుని కుమారుడు శ్రీనివాస్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ అమ్మకం

నవతెలంగాణ-రామన్నపేట



రామన్నపేట మండల కేంద్రంలో ఎక్స్పైర్ అయిన కూల్ డ్రింక్స్ అమ్ముతుండగా వినియోగదారులు దుకాణాల యజమానులను నిలదీయడంతో మాకు తెలియదని, గమనించలేదని, డీలర్ కూల్ డ్రింక్స్ డీలరు సప్లై చేశారని దుకాణాల నిర్వాహకులు తెలపడంతో మీరు గమనించరా మా ప్రాణాలతో ఆడుకుంటారా అని వినియోగదారులు వాగ్వివాదానికి దిగారు. మండలకేంద్రంలో ఉన్న కూల్‌డ్రింక్స్ డీలర్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన హుటాహుటిన దుకాణాల వద్దకు వచ్చి గడువు ముగిసిన కూల్ డ్రింక్స్‌ను తీసుకెళ్లాడు.సంక్రాంతి పండుగ ఉన్నందున ఎవరూ గమనించరు తీసుకెళ్తారని ఉద్దేశంతో ఎక్స్పైర్ అయిన కూల్‌డ్రింక్స్ అమ్మి సొమ్ము చేసుకోవడానికి డీలర్, దుకాణదారులు ప్రయత్నిస్తున్నారని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కూల్ డ్రింక్స్ ఎక్స్పైర్ అయి నేటికీ 20 రోజులవుతుందని వినియోగదారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేసిన దాఖలాలు లేవని ప్రజలు ఆరోపిస్తున్నారు.ఫుడ్ సేఫ్టీ అధికారులు వచ్చి నామమాత్రంగా తనిఖీలు చేసి అమ్యామ్యాలు తీసుకొని వెళుతూ ఉంటారని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. పండుగపూట చల్లని పానీయాలు సేవించి వినియోగదారులు అప్రమత్తంగా ఉండక తప్పదు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-మద్దిరాల



అనారోగ్యంతో బాధ పడుతూ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రము లో చోటు చేసుకుంది. ఎస్సై వీరన్న తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన ఎల్లు వెంకట్ రెడ్డి తండ్రి సత్తిరెడ్డి,(43), జేసిబి ఆపరేటర్‌గా పని చేస్తూ మద్యం తాగుడుకు అలవాటు పడి, అనారోగ్యంతో బాదపడుతూ ఈ నెల మూడవ తేదీ సాయంత్రం ఎవరికి తెలియకుండా ఇంటి నుండి వెళ్లిపోయాడని కుటుంబ సభ్యులు వెతకగా తన ఇంటి పక్కన గల బోలగాని మల్లయ్య పడావుబడిన పశువుల కొట్టంలోని దూలానికి చీరతో ఉరి వేసుకొని చనిపోయినాడు. మృతిని బార్య ఎల్లు అనిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, పోస్ట్ మార్టం చేయించి మృతదేహంను అతని బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. మృతిని ఇద్దరు కూతుళ్ళు సంతానం కలరు.

వాహనాల తనిఖీ

నవతెలంగాణ-తిరుమలగిరి

జిల్లా ఎస్పీ ఆదేశానుసారం శనివారం సాయంత్రం నాగారం సి ఐ రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని సూర్యాపేట జనగాం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వాహనాల తనిఖీ తో పాటు ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తో పాటు ఇన్సూరెన్స్ తప్పకుండా కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆయన అన్నారు. నిబంధనల ప్రకారం అనుమతి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్, మరియు కానిస్టేబుళ్ల పాల్గొన్నారు.

బీజేపీ పట్టణ అధ్యక్షులుగా గుండాల నరేష్

నవతెలంగాణ-చిట్యాల



భారతీయ జనతా పార్టీ చిట్యాల మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఒకటవ వార్డుకు చెందిన గుండాల నరేష్ గౌడ్ ను ఎంపిక చేసినట్టు జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి , ఎన్నికల ఇన్చార్జి కట్ట సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నరేష్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన బాధ్యతను పార్టీ ఎదుగుదలకు ప్రజా సమస్యల మీద నిరంతరం పోరాటం చేస్తూ నాయకులకు కార్యకర్తలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ పార్టీ రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు దిశగా సాగే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా బెల్లంకొండ

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కమిటీని శనివారం స్థానిక రాకేష్ డిగ్రీ కళాశాలలో ఎన్నుకున్నారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ రామ మూర్తి, గౌరవ అధ్యక్షు లుగా కాంపాటి రాధాకృష్ణగౌడ్, ప్రధాన కార్యదర్శిగా చిత్తలూరు యాదగిరిగౌడ్, కోశాధికారిగా గుణగంటి వెంకటేశ్వర్లుగౌడ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఏలుగూరి కిరణ్‌గౌడ్, అసోసియేట్ అధ్యక్షులుగా బెల్లంకొండ రామచంద్రం గౌడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా పబ్బతి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. ఈ సందర్భంగా బెల్లంకొండ రామమూర్తిగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లా లోనే గౌడ ఉద్యోగులు 800 మంది సభ్యత్వం కలిగిన అతి పెద్ద సంస్థ జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం అని తెలిపారు. జిల్లా గౌడ ఉద్యోగుల సంక్షేమ సంఘం రిటైర్డు ఉద్యోగులు ఉద్యోగుల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజ ర్వేషన్ కల్పించాలన్నారు.4 డివిజన్ల పరిధిలో జరిగిన ఈ సమావేశంలో జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం నాయకులు సాయిబాబాగౌడ్, వెంకటయ్య గౌడ్, కనకమల్లుగౌడ్, తండు అంజయ్యగౌడ్,దేశగాని పాపయ్యగౌడ్, అల్లాడి సత్యనారాయణగౌడ్, చికూరికృష్ణగౌడ్, మండవ కృష్ణమూర్తిగౌడ్, సురభి శ్రీధర్ పాల్గొన్నారు.



రంగవల్లి నైపుణ్యమే కాదు రాజకీయ చైతన్యం పెంచుకోవాలి

- ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభావతి

నవతెలంగాణ-హాలియా



మహిళలు రంగవల్లి లక్కీ వంటింటిలకే పరిమిత కాకుండా రాజకీయ చైతన్యం కూడా పెంపొందించుకోవాలని హైద్రాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలుపునిచ్చారు.హాలియాలో పదో వార్డులో ఐద్వా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ముగ్గుల పోటీకి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాటు నుంచి నేటి వరకు పాలకులు మహిళల పట్ల చిన్నచూపే చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. నేటి ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సమాజంలో సగభాగం ఉన్న మహిళలకు రాజకీయంగా ఆర్థికంగా సగభాగం అవకాశాలు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపుల ద్వారా మద్యం ఏరులై పారుతుందని మద్యానికి బానిసైన కుటుంబాలు ఇంటి పెద్దను కోల్పోయి వీధిన పడుతున్నారని తక్షణమే బెల్ట్ షాపులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షులు పోలె బోయిన వరలక్ష్మి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అవుతా సైదులు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి కారంపూడి ధనమ్మ,రేవెల్లి వెంకటేశ్వర్లు పొదిల వెంకన్న, జటావత్ రవి నాయక్ ప్రైస్ దాతలు బందులు సైదులు,సంతోష్, పుష్పలత జిల్లా సైదులు తదితరులున్నారు.

నేడు నేరేడుచర్లకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి రాక

- రూ.18.57 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-నేరేడుచర్ల

తెలంగాణ పౌరసరఫరాల శాఖ మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదివారం నేరేడుచర్ల మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొంటారు. సుమారు 18.57 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. దిర్శించర్ల గ్రామంలో సిఆర్ఆర్ నిధులు మూడు కోట్ల 20 లక్షలతో దిర్శించర్ల నుండి చిట్టపు వారి గూడెం వరకు బీటీ రోడ్డుకు శంకుస్థాపన, నేరేడుచర్ల పట్టణంలోని శివాలయం బైపాస్ ఆర్చి వద్ద టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రెండు కోట్ల 79 లక్షల తో జాన్ పాడ్ ఆర్ అండ్ బి రోడ్డు నుండి హుజూర్నగర్ ఆర్ అండ్ బి రోడ్డు వరకు బీటి రోడ్డుకు శంకుస్థాపన. 52 లక్షలతో జాన్పాడు రోడ్డు నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు సిసి రోడ్డుకు శంకుస్థాపన, ఒక కోటి 30 లక్షలతో మెయిన్ రోడ్డు నుండి హిందూ స్మశాన వాటిక వరకు సిసి రోడ్డుకు శంకుస్థాపన, నేరేడుచర్ల ఎస్ఎస్పి క్యాంపు వద్ద ఎస్పిఐ నిధులు 1.50 కోట్లతో నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలో అంతర్గత సిసి రోడ్లు మరియు సిసి డ్రయన్ నిర్మాణంకు శంకుస్థాపన. నేరేడుచర్ల మార్కెట్ యార్డ్ దగ్గర టి యు ఎఫ్ ఐ డి సి నిధులు సుమారు 1.39 కోట్లతో మార్కెట్ ఆఫీసు నుండి జాన్పాడు రోడ్డు వరకు సిసి రోడ్డుకు శంకుస్థాపన, 30 లక్షలతో లైబ్రరీ భవనం కు శంకుస్థాపన, 33 లక్షలతో ఎన్టీఆర్ నగర్లో సీసీ రోడ్లకు శంకుస్థాపన, అనంతరం ముస్లిం సోదరులతో ముఖాముఖి. నేరేడుచర్లలోని శిశు మందిర్ వద్ద టీయూఎఫ్ఐ డిసి నిధులు 2.84 కోట్లతో ఆర్ త్రీ కాలువ నుండి ఆరో వార్డు కల్వర్టు వరకు సిసి డ్రైన్‌కు శంకుస్థాపన, 1. 30 కోట్లతో ఆర్ త్రీ కాల్వ నుండి శిశు మందిర్ వరకు సిసి రోడ్డుకు శంకుస్థాపన, 40 లక్షలతో నేడుచెర్ల టౌన్ హాల్ మొదటి అంతస్తు నిర్మాణం కు శంకుస్థాపన, నేరేడుచర్ల శాంతినగర్ లో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు 2 కోట్లతో శాంతినగర్ బిటి రోడ్డు నుండి కమలానగర్ వరకు సిసి రోడ్ నిర్మాణం శంకుస్థాపన. అనంతరంనేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో రాష్ట్రస్థాయి గ్రామీణ కబడ్డీ పోటీలు ప్రారంభిస్తారు. .

గుట్ట దేవస్థానం నుండి వేతనం ఉత్తర్వును ఉపసంహరించుకోవాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



తిరుమల తిరుపతి దేవస్థానంలో కాంట్రాక్టు ప్రాతిపదికన ఆఫీస్ ర్యాంక్ స్పెషల్ డ్యూటీ లైసెన్ ఆఫీసర్‌గా విధులు నిర్వహించేందుకు ప్రభుత్వం నియమించిన ఉద్యోగి కి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నుండి జీతభత్యాలు ఇచ్చే ఉత్తర్వులను తక్షణమే ఉపసంహరించే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును సీపీఐ నాయకులు కోరారు.శుక్రవారం హైదరాబాదులో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మమండల కార్యదర్శి కల్లపల్లి మహేందర్,సహయ కార్యదర్శి పేరబోయిన మహేందర్,నాయకులు పేరబోయిన పెంటయ్య,నాయకులు గోరేటి రాములు, పేరబోయిన బంగారి, మాటూరు మల్లయ్య గోపగాని రాజు ఉన్నారు.

పోస్టాఫీస్‌లో ఆధార్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు పోస్టాఫీస్‌లో కొత్తవి,ఆధార్ సవరణలు, ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని, ఆలేరు సబ్ పోస్ట్ మాస్టర్ భూపాల్‌రెడ్డి అన్నారు.ఆలేరు మండలకేంద్రంలో శనివారం పోస్టల్ కార్యాలయం వద్ద ఐదేండ్లు పైబడిన పిల్లల ఫొటో స్వతహాగా వేలిముద్రలు నమోదు కొరకు సంప్రదించాలని కోరారు. పదేండ్ల లోపు ఆడపిల్లలకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్యసమృద్ధి యోజన పథకం, పదేండ్లు పైబడిన ఆడబిడ్డలు, మగ బిడ్డల కొరకు పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాలలో చేరడానికి ప్రతి ఒక్కరికి ఆధార్‌కార్డు తప్పనిసరిగా అవసరమన్నారు.లబ్ధిదారులు తమ వేలిముద్రలు రాకుంటే పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ సిబ్బంది ద్వారా డ్రా చేసుకునేవారు, ఆధార్ రీ ఎన్‌రోల్ చేయించుకుని స్వతహాగా తమ వేలిముద్రలతో తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఎం. శ్రావణ్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగం బలోపేతం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



విద్యారంగం బలోపేతం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటీ శంకర్ ఆరోపించారు.ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం శనివారం స్థానిక యూటీఎఫ్ ఆఫీసులో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో వస్తే విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తామని అనేక వాగ్దానాలు చేసి గాలికి వదిలేసిందన్నారు. తెలంగాణలో బకాయిలో ఉన్న 8700 కోట్ల స్కాలర్షిప్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులను యాజమాన్యాలకు ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ఉన్న గురుకులాలలో సరైన మౌలిక సదుపాయాలు లేక నాన్ టీచింగ్ కుకింగ్ ఫ్యాకల్టీ పూర్తిగా నింపకుండా అనేక సమస్యలు ఉన్న పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలోపేతం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించకుండా విద్యారంగాన్ని తూట్లు పొడిచే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం పెట్టడం లేదన్నారు తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల శ్రద్ధ వహించి సొంత భవనాలు నిర్మించాలని కోరారు విద్యారంగ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆకారపు నరేష్ జిల్లా ఉపాధ్యక్షులు సైదా నాయక్ లక్ష్మణ్ వెంకటేష్ రవీందర్ జిల్లా కమిటీ సభ్యులు జగదీష్ వీరన్న సంపత్ నవదీప్ త్రిష పుష్పలత చరణ్ వర్షిత్ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అతిత్వరలో మారనున్న మోత్కూర్ రూపురేఖలు



- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు

నవతెలంగాణ-మోత్కూర్

ప్రతి సంవత్సరం ఇదే తరహాలో ఈ స్థలంలో ముగ్గుల పోటీలు, క్రీడోత్సవాలు నిర్వహించాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. శనివారం మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, క్రీడోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మందుల సామేలు మాట్లాడుతూ కొంతమంది వ్యక్తులు ఈ స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని, స్థలాన్ని మోత్కూర్ ప్రజల హక్కుగా భావించి కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. మహిళలు సంక్రాంతి ముగ్గుల పోటీలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో మోత్కూర్ మెయిన్ రోడ్డు బొందల గడ్డగా ఉండేదని, నేడు మెయిన్ రోడ్ సిమెంట్ రోడ్డు తో నిర్మిస్తున్నామని అతి త్వరలోనే మోత్కూర్ రూపురేఖలు మారుస్తానని, మోత్కూర్‌కు బస్ డిపో, డిగ్రీ కళాశాల తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. అనంతరం ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం కవిత లక్ష్మీనరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బొల్లెపల్లి వెంకటయ్య, ఎస్సై నాగరాజు, కమిషనర్ సి, శ్రీకాంత్, అఖిలపక్ష నాయకులు, మహిళలు, క్రీడాకారులు. తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణమాఫీ నాటకం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



రాష్ట్రంలో ఆరు క్లారిటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా ముచ్చుతోందని రైతు రుణమాఫీ పేరుతో నాటకం ఆడుతూ రైతు భరోసా పేరుతో రైతులను నూటకపు మాటలతో మోసం చేస్తున్నారని, హామీలు అమలు చేయని రండ సీఎం రేవంత్‌రెడ్డి అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు.ఆరు గ్యారంటీల గారడీ మాటలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఏ ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేసిందని ఆరోపించారు.ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని నమ్మబలికి కేవలం 17 లక్షల మంది రైతులకు రుణాలు మాఫీ చేశామన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.15వేల రైతుభరోసా కల్పిస్తామని, కౌలురైతులకు రూ.12 వేలిస్తామని చెప్పి ఇప్పటివరకు వారి ఖాతాలలో రూపాయి కూడా వేయలేదని మండిపడ్డారు. మహిళలకు రూ.2500 ,మహిళకు స్కూటీలు, తులం బంగారం ఇంతవరకు రైతులకు రైతుభరోసా ఇవ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు.లగచర్ల ఘటనపై గిరిజనులకు భయాందోళనకు గురిచేసి అమాయక ప్రజలపై కేసులు పెట్టి భయానక ఆందోళన వాతావరణం సృష్టించారని ఆరోపించారు.ఖమ్మం జిల్లాలోని ముఖ్యమంత్రి నియోజకవర్గంలో ఇంతవరకు రైతుల రుణమాఫీ కాలేదని ఎద్దేవా చేశారు. బుకాసురులు లాగా భూములను కబ్జా భూమాఫియా లు తయారయ్యారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులు కట్టకుండానే ప్రాజెక్టులపై ఫోజులిచ్చుకుంటూ ఫొటోలు దిగి సాగునీరును అందిస్తున్నట్లు ఫొజులిస్తున్నారని అగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి.కేటీఆర్‌పై కేసులు పెడుతున్నామని కార్యకర్తల్లో భయాందోళన వాతావరణాన్ని సృష్టిస్తున్నారని ఆరోపించారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి

- యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్.రాములు

నవతెలంగాణ-కోదాడటౌన్

వరంగల్, ఖమ్మం, నల్గొండ నియోజక వర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డి కి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసి గెలిపించాలనీ టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు పిలుపునిచ్చారు శనివారం కోదాడ యూటీ ఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన డివిజన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగం నిలబడాలన్న ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం కావాలన్నా ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలన్నారు. గత ఆరేండ్లలో ప్రభుత్వ రంగంలోని వివిధ మేనేజ్మెంట్ల పాఠశాలలో సమస్యల పరిష్కారం కోసం టీఎస్‌యూటీఎఫ్,యూఎస్‌పీఎస్ చేసే పోరాటాలకు శాసనమండలి వేదికగా గొంతెత్తి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేసారనీ మరోమారు నర్సి రెడ్డి ని గెలిపించాలన్నారు. ఈ సమావేశం లో టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శులు నాగేశ్వరరావు, పాండురంగా చారి,జ్యోతి, పూర్వ జిల్లా అధ్యక్షులు ధనమూర్తి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్దన్, అకాడమిక్ సెల్ కన్వీనర్ చందా శ్రీనివాసరావు, వివిధ మండలాల బాధ్యులు నక్క శ్రీనివాస్, ఆంజనేయులు, ఎం. శ్రీనివాస్, ఎన్ శ్రీనివాస్, సైదిరెడ్డి, రాంపల్లి శ్రీను శ్రీను,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేటలో...



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

సూర్యాపేట: తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిహెచ్ రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో జిల్లా కోశాధికారి జి వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలని పేర్కొన్నారు. ఆదర్శ పాఠశాలలు గురుకులాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 010 ద్వారా జీతాలు అమలు చేయాలన్నారు. ఆరోగ్య కార్డులను అందజేయాలని, కేజీబీవీలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస మూలవేతనమును ప్రకటించాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస గౌరవ వేతనం అమలు చేయాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా మధ్యాహ్న భోజనానికి విద్యార్థులకు ఇచ్చే మొత్తాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ అనిల్ కుమార్, జిల్లా కార్యదర్శులు వెలుగు రమేష్, ధరావతు లాలు, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు డి శ్రీనివాసచారి, స్టడీ సర్కిల్ కన్వీనర్ ఆర్ శ్రీను, సోషల్ మీడియా కన్వీనర్ పి అభినవ్, సాంస్కృతిక కమిటీ కన్వీనర్ ఆనంద్, వివిధ మండలాల బాధ్యులు ఆర్ సత్యనారాయణ, ఏ సీనయ్య, డి రమేష్ ,డి శ్రీను, ఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు

నవతెలంగణ-కోదాడటౌన్

ఫిబ్రవరి రెండవ తేదీన సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘం ఎన్నికలు నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు మాశెట్టి అనంతరాములు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025- 26 గానుఆర్యవైశ్య సంఘం జిల్లా ఎన్నిక ఫిబ్రవరి రెండవ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో అధ్యక్ష స్థానానికి కోదాడ డివిజన్‌కు చెందిన కోదాడ పట్టణం, కోదాడ మండలం, అనంతగిరి, నడిగూడెం, మునగాల, చిలుకూరు మండలాలకు చెందిన వారు మాత్రమే నామి నేషన్లను దాఖలుచేయాల్సి ఉంటుం దన్నారు. ఈనెల 27న సూర్యాపేట జిల్లాకేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవ స్థానంలో నామినేషన్లను దాఖలు చేయాలన్నారు. పోటీ చేసేవారు వ్యక్తిగతంగా నామినేషన్ ఫారంను తీసుకొని నింపి దాఖలు చేయాల్సి ఉంటుం దన్నారు.అదేరోజు దరఖాస్తులను పరిశీలించి తుదిజాబితాను విడుదల చేస్తామన్నారు.



విజ్ఞాన విహారయాత్రకు ఆదర్శ పాఠశాల ఎంపిక

నవతెలంగాణ-తిరుమలగిరి

కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా స్కూల్స్ పథకానికి తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారం మోడల్ స్కూల్ సెలెక్ట్ కావడం జరిగింది. అందులో భాగంగా పీఎం శ్రీ స్కూల్‌కి సెలెక్ట్ అయినటువంటి పాఠశాలలకు ఉచితంగా ఎక్స్పోజర్ విజిట్ అవకాశం కల్పించడం జరిగింది. ఎక్స్పోజర్ విజిట్‌లో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్ అనంతారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అందరూ కలిసి ములుగు జిల్లాలోని కాకతీయ రాజులు నిర్మించిన చారిత్రాత్మక రామప్ప దేవాలయం, దేశంలో అతిపెద్దదైన ఎస్ఎస్ఆర్ పాల ఉత్పత్తి పరిశ్రమను విజిట్ చేయడం జరిగింది. దీన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ సంజీవ్‌కుమార్ మాట్లాడుతూ ఎక్స్పోజర్ విజిట్స్ వలన విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, చారిత్రక నేపథ్యం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని తెలిపారు. దీనిలో విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వడ్డే ఓబన్న జయంతి వేడుకలు

నవతెలంగాణ-దామరచర్ల

దామరచర్ల వడ్డెర సంఘం ఆధ్వర్యంలో రేనాటి వీరుడు వడ్డే ఓబన్న జయంతి వేడుకలను దామరచర్ల లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసంఘం మండల అధ్యక్షులు ఓర్సు బిక్షమయ్య మాట్లాడుతూ వడ్డె ఓబన్న స్వాతంత్ర ఉద్యమం లో చురుకుగా పాల్గొని దేశం కోసం ప్రాణాలు సైతం లెక్క చేయకుండా పోరాడారని గుర్తు చేశారు . అదే విధముగా వడ్డెరలను ఎస్ టి లలో చేర్చి తగిన న్యాయం చేయాలనీ ప్రభుత్వాని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జిల్లా ఉపాధక్ష్యులు మహంకాళి సైదులు, డేరంగుల గోవిందు, పల్లపు గురవయ్య, డేరంగుల వేంకటేశ్వర్లు, డేరంగుల దుర్గయ్య, తురక రామకృష్ణ,వంటిపులి చెన్నారావు, మంజుల శ్రీకాంత్, గుంజ దుర్గారావు, కుంచాల శివ,గుంజ శివ శంకర్, కోమెర సైదులు, తురక శ్రీను, డేరంగుల సత్యం తదితరులు పాల్గొన్నారు.

రెండు తెలుగురాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు

నవతెలంగాణ-చిలుకూరు

ఈనెల 12వ తేదీన రెండు తెలుగురాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభిస్తున్నట్లు శనివారం మండలకేంద్రంలోని ఫ్రెండ్స్ యూత్ సభ్యులు తెలిపారు.ఈ పోటీలలో గెలుపొందిన వారికి మొదటి బహుమతి15016 రెండవ బహుమతి12016 మూడవ బహుమతి10016 నాలుగో బహుమతి8016 ఐదవ బహుమతి6016 ఆరవ బహుమతి4016 బెస్ట్ క్యాచర్ బెస్ట్ రైడర్ బహు మతులు ఉంటాయన్నారు. క్రీడాకారులకు టీ షర్ట్స్ దాత దొడ్డ సక్కుబాయమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు దొడ్డా సురేష్ బాబు అందజేస్తున్నారని తెలిపారు ఈ పోటీలలో పాల్గొనే టీములు ఎంట్రీ ఫీజు 300 రూపాయలు ముందస్తుగా చెల్లించాలన్నారు కమిటీ నిర్ణయ ప్రకారం ఆయా టీములు మలుచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నీళ్ల ఐలయ్య కాదు.. భూదందాల ఐలయ్య...

- డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



నీళ్ల ఐలయ్య కాదు... భూదందాల ఐలయ్య... నువ్వు జీవితంలో నీళ్ల ఐలయ్యవు కాలేవు... ఎక్కడ నుంచి తెచ్చినావు నీళ్లు అని ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి ప్రశ్నించారు. శనివారం, యాదగిరిగుట్ట బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ సీఎం కేసీఆర్ గజ్వేల్ ఎమ్మెల్యే కావడం వల్ల,అక్కడ ప్రాజెక్టులు కట్టడం వల్ల ఆలేరు నియోజకవర్గానికి సాగు, తాగునీళ్లు వస్తున్నాయని తెలిపారు. ఆలేరు నియోజకవర్గం సముద్రమట్టం నుంచి 532 మీటర్ల ఎత్తులో ఉందన్నారు.ఈ నియోజకవర్గానికి గోదావరి జలాలు రావాలంటే మన నియోజకవర్గానికి సంబంధించిన ఎమ్మెల్యే నీళ్ల శాఖ మంత్రి లేక ముఖ్యమంత్రి అయితేనే ఆలేరు నియోజకవర్గానికి నీళ్లు వస్తాయని తెలిపారని చెప్పారు.మనకంటే ఎత్తులో మనపై ఉండే నియోజకవర్గ ఎమ్మెల్యే ముఖ్యమంత్రి అయి, కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి, ఎత్తిపోతల ద్వారా అక్కడ నీళ్లు తెచ్చుకుంటే అక్కడ నుంచి మనకు వస్తున్నాయని గుర్తు చేశారు.కాళేశ్వరం, బ్యారేజీలు, మల్లన్నసాగర్, కొండపోచమ్మ నిర్మించి డిస్ట్రిబ్యూటరీ కాలువలు 14, 15, 16 త్రవ్వి, కట్టడానికి గత బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి పదేండ్లు పట్టిందన్నారు .తద్వారా ఆలేరు నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు.తపస్‌పల్లి నుంచి నీళ్లు రెండు గ్రామాలకు వస్తాయని గతంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత బొందుగులకు నాలుగు పర్యాయాలు, కొలనుపాక గ్రామానికి రెండు పర్యాయాలు నీళ్లు తెచ్చారని, అక్కడ ఏ రైతును అడిగిన చెప్తారని, నీకు దమ్ము..ధైర్యం ఉంటే కూరారం, జ్వాల, పాముకుంట, బూరుగుపల్లి, పారుపల్లి ఈ గ్రామాలలోకి తపాస్పల్లి నీళ్లు తీసుకురావాలని సవాల్ విసిరారు.తపస్‌పల్లి నీళ్లపై అబద్ధాలు చెప్పడానికి సిగ్గు శరం ఉండాలని ధ్వజమెత్తారు.బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో కొండపోచమ్మ ద్వారా బొమ్మలరామారంలో 15 గ్రామాలలో, తుర్కపల్లిలో 10 గ్రామాలలో, గుండాలలో 20 గ్రామాలకు 19 గ్రామాలలో చెరువులు నింపామన్నారు. ఎక్కడ కాల్వలు తవ్వి.. నీళ్లు తీసుకొచ్చావో ప్రజల సమక్షంలో తెలుసుకుందాం పదా అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలఅధ్యక్షులు కర్రె వెంకటయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షులు కవిడే మహేందర్, బొట్ల యాదగిరి, బీసు చందర్‌గౌడ్, గంగుల శ్రీనివాస్, సట్టు తిరుమలేష్, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి, మాజీ ఏఎంసీ చైర్మెన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ తోటకూరి అనురాధ, పీఏసీఎస్ చైర్మెన్లు ఇమ్మడి రాంరెడ్డి, మొగులగాని మల్లేష్, మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, గుట్ట కౌన్సిలర్లు బూడిద సురేందర్, ఆవుల మమత సాయి, మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ కళ్లెం స్వాతి, కోరె భిక్షపతి, ఎగ్గిడి కృష్ణ, తోటకూరి బీరయ్య, కల్వకొలను సతీష్‌రాజ్, మిట్టఅనిల్, రేపాక స్వామి, దావూద్, దేవపూజ అశోక్ పాల్గొన్నారు.

డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-క్లాక్‌టవర్



డీవైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో శివాజీ నగర్ లో సంక్రాంతి పండుగ సందర్భంగా. శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డి.వై.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో ముగ్గులు క్రీడల పోటీలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అందరికీ విద్య ఉపాధి కల్పించాలని పోరాటాలు నిర్వహిస్తూనే పండుగ సందర్భంగా మహిళల సృజనాత్మకతను వెలికి తీయడానికి ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు .యువతకు కాంగ్రెస్ గత ఎన్నికల్లో రంగారెడ్డి జిల్లాలో జరిగిన సభలో యూత్ డిక్లరేషన్ ప్రకటించారు. యువత స్వయం ఉపాధి పొందే విధంగా 10 లక్షల వడ్డీ లేని రుణం ఇస్తామన్నారు అదేవిధంగా నిరుద్యోగ భృతి 4000 రూపాయలు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం అయినా హామీలను అమలు చేయడం లేదన్నారు. హామీల అమలు కోసం డీవైఎఫ్ఐ యువతను అంతా ఏకం చేసి పోరాటం నిర్వహిస్తామన్నారు. అనంతరం ముగ్గుల పోటీల పాల్గొన్న అందరికీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ ముగ్గుల పోటీలకు మొదటి, రెండవ, తృతీయ బహుమతులు, పాండురంగ టెక్స్టైల్స్ , కన్సలేషన్ సి.కే హాస్పిటల్ వారు అందజేశారు. ముగ్గుల పోటీలో 100 మంది మహిళలు పాల్గొన్నారు. ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, బాతుక. సత్తయ్య అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ వేదశ్రీ శ్రీనివాస్, ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వడ్డగాని మహేష్ ,మాజీ కౌన్సిలర్ ఎండి.సలీం, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ డీవైఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి కోట్ల. అశోక్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాలాది కార్తిక్, పట్టణ ఉపాధ్యక్షులు కార్లపూడి రాము, అవులగిరి, రవీందర్, పూర్ణలకిషన్, కుమార్, నాయకులు గణేష్, మహేష్, షరీఫ్, మధు సూదన్‌రెడ్డి,పల్లెబోయిన చంద్రకల, కార్లపుడి నవ్య,అంకిత, కావ్య, సరయు, స్వప్న సరిత,రాధిక, నిహారిక, గీత, పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి

- ఎమ్మెల్యే బీఎల్‌ఆర్ కు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి డా.మల్లు గౌతమ్‌రెడ్డి, జిల్లా నాయకులు దాయనంద్‌లు డిమాండ్ చేశారు. శనివారం ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం 18000 ఇవ్వాలన్నారు. పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 50 లక్షల ఇన్సూరెన్స్ అవకరం కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని పెన్షన్ జీతంలో సగం ఇవ్వాలని డిమాండ్ చేశారు గతంలో కమిషనర్ ఇచ్చిన హామీల ప్రకారం సంవత్సరానికి 20 రోజుల సెలవు ఇవ్వాలని ఆదివారం పండుగ రోజులలో సెలవు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రసూతి సెలవులు ఆరు నెలలు ఇవ్వాలని, నాణ్యమైన యూనిఫామ్ ఇవ్వాలన్నారు. బకాయిలు ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. వీటి పరిష్కారం కోసం అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వ పై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఆశా అధ్యక్షురాలు మహేశ్వరి, పద్మ, లక్ష్మీ,జయమ్మ, సరితా,శారద, కళావతి, విఘ్నేశ్వరి ఉన్నారు.

ప్రతి ఒక్కరూ ప్రయాణం జాగ్రత్తలు పాటించాలి

- సాగర్ సిమెంట్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణమూర్తి

నవతెలంగాణ-మఠంపల్లి

ప్రతి ఒక్కరూ ప్రయాణం చేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సాగర్ సిమెంట్స్ వైస్ ప్రెసిడెంట్ ఎంవీ.రమణమూర్తి అన్నారు.శనివారం పరిశ్రమలో జాతీయ రహదారి భద్రత వేడుకల్లో భాగంగా కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 11 నుండి 17 వరకు జరిగే వేడుకల్లో పరిశ్రమలో ప్రతిరోజు కార్మికులకు,ఉద్యోగులకు ప్రయాణ భద్రతా సూచనలు చేస్తామన్నారు.ద్విచక్ర వాహనాలు నడిపే వారు హెల్మెట్ ధరించాలని,కార్లు,పెద్దవాహనాలు సీటు బెల్టు ధరించాలని,వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్లలో మాట్లాడారాదని సూచించారు.వాహనాలు అతివేగంగా నడపరాదని నియంత్రణలోనే నడపాలన్నారు. కార్మికులు పనిచేసే చోట అక్కడి అధికారులు సూచించిన ప్రకారం భద్రత తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డీజీఎం హెచ్‌ఆర్ హేమంత్, పరిశ్రమ అధికారులు సుబ్రహ్మణ్యం, ఆనంద్‌రెడ్డి, తూడివెంకట్‌రెడ్డి, వి.వెంకట్‌రెడ్డి, కొండలు తదితరులు పాల్గొన్నారు.

చేనేతల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ చిత్తశుద్ధి అభినందనీయం

- రూ.168 కోట్లతో చేనేత అభయహస్తం ప్రకటించి మాట నిలబెట్టుకున్న సీఎం
- కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న రమేష్

నవతెలంగాణ-రామన్నపేట



రాష్ట్రంలోనే చేనేత, జౌళి వృత్తిదారులకు, కార్మికులకు రూ. 168 కోట్లతో చేనేత అభయహస్తం పథకాన్ని ప్రవేశపెట్టి కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేనేత వృత్తిదారుల పట్ల తనకున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పున్న రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అభయహస్తం పథకం ఆమోదించడంతో చేనేత వృత్తిదారులు, కార్మికులలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. 2024-2025సంవత్సరానికి రూ.168 కోట్ల నిధులు విడుదల చేయడంతో వృత్తిదారులకు గతంలో ఆయన ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని తెలిపారు.అభయహస్తం పథకంలో భాగంగా తెలంగాణ నేతన్న పథకం, తెలంగాణ నేతన్న భద్రత పథకం, తెలంగాణ నేతన్న భరోసా పథకం అనుబంధ పథకాలు ఉంటాయన్నారు. త్వర లోనే చేనేతసహకార సంఘాల బ్యాంకు క్యాష్ క్రెడిట్ అప్పు, బ్యాంకులలో ఉన్న వ్యక్తి గత రుణాలు మాఫీ అవుతాయని తెలిపారు. తెలంగాణ లోని ప్రతి చేనేత, పవర్ లూం కార్మికులు తెలంగాణ చేనేత సహకారసంఘాలు, చేనేత గ్రూప్‌లంతా సంతోషంగా ఉన్నారన్నారు.సీఎం రేవం త్‌రెడ్డికి, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వం ్రావులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

గ్రామీణ వైద్యుల సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం



మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం నూతన మండల కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా అలెపు ప్రసాద్ మండల అధ్యక్షులుగా బి ఎల్ నారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా అంబటి రవికిరణ్, ప్రచార కార్యదర్శులుగా మస్కు నరేందర్, గుర్రం మల్లేష్ కార్యవర్గ సభ్యులుగా శ్యాంబాబు, నరేందర్‌లతోపాటు గౌరవ సలహా దారులు సూదగాని లక్ష్మయ్యగౌడ్,వంగ శ్రీనివాస్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు బిఎల్ నారాయణ గౌడ్ మాట్లాడుతూ సీజన్ వ్యాధుల పట్ల మండల ప్రజలకు అవగాహన కల్పిస్తూ, గ్రామీణ వైద్యుల సహకారంతో సేవా దృక్పథంతో మెరుగైన వైద్యం అంది ంచుటకు, సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు ఉపేందర్, అంజిరెడ్డి, మచ్చగిరి, నరసింహ, శ్రీనివాస్, ఎల్లారెడ్డి, దేవదాస్, నాగరాజు, అత్రి, మధు, రాజ్ కుమార్, శ్రీకర తదితరులు పాల్గొన్నారు .

మండల సంస్కృతి సేన అధ్యక్షునిగా ఖాజా

నవతెలంగాణ-అర్వపల్లి



తెలంగాణ రాష్ట్ర సంస్కృతిక సేన చైర్మెన్ మండల సంస్కృతిక సేన అధ్యక్షులుగా వల్లాల ఖాజా యాదవ్‌ను నియమించారు. ఆయన మాట్లాడుతూ నాఎన్నికకు సహ కరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చినందుకు క్రమం తప్పకుండా పనిచేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన వెన్నెలక్క ఆదేశానుసారం రాష్ట్ర అధ్యక్షులు చక్రాల రగన్న సూర్యాపేట జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ తుంగతుర్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తడకమల్ల పరుశురాములు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

కోదాడలో ఉత్సాహంగా రాష్ట్ర స్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడలో రాష్ట్రస్థాయి వెయిట్ లిఫ్టింగ్ పోటీలు పట్టణంలోని స్థానిక తేజ పాఠశాల ఆవరణలో శనివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. కాగా ఈ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా కోదాడ మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు హాజరై ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే మంచి గుర్తింపు ఉంటుందన్నారు. కోదాడ ప్రాంతం నుంచి ఎంతమంది క్రీడాకారులు జాతీయ అంతర్జాతీయ స్థాయి పోటీలో రాణిస్తున్నారని ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో వారిని ప్రోత్సహిస్తే మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు అనంతరం తెలంగాణ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి మొదటిరోజు మొత్తం 120 మంది హాజరయ్యారని జూనియర్ సీనియర్ క్యాటగిరిలో మెన్ అండ్ ఉమెన్‌కు అదేవిధంగా యూత్ విభాగంలో బాయ్స్, గర్ల్స్ కు పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం వేళా కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి పాల్గొని మొదటిరోజు పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మెన్ వంగవీటి రామారావు, కోదాడ మున్సిపల్ చైర్మెన్ సామినేని ప్రమీల, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, రాష్ట్ర నాయకులు మహబూబ్ జానీ, మేకల వెంకట్రావు, తెలంగాణ రాష్ట్ర వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పాలడుగు ఖ్యాతి, మున్సిపల్ వైస్‌చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, వెయిట్ లిఫ్టింగ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పుల్లారావు, జానకి రామయ్య, హనుమంత రాజు, శివ, కృష్ణమూర్తి, శ్రీనివాస్, శివ గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

అమరవరపు సతీష్‌కు అరుదైన అవకాశం

నవతెలంగాణ-గరిడేపల్లి



మండలం పరిధిలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన డప్పు కళాకారుడు అమరవరపు సతీష్‌కు అరుదైన అవకాశం లభించింది. ఈనెల 26న దేశ రాజధాని ఢిల్లీలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కింది. ఈ అవకాశం రావడం సతీష్ కి రెండోసారి కావడం విశేషం. డప్పు కళాకారుడు జానపద సామ్రాట్ అవార్డు గ్రహీత అమరవరపు సతీష్ ఆధ్వర్యంలో తెలంగాణ మట్టి కళారూపమైన డప్పు దరువును ఢిల్లీ రాష్ట్రపతి భవన్ లోని కర్తవ్యాపత్ లో వినిపించనున్నారు. గణతంత్ర దినోత్సవం వేడుకల్లో రెండవసారి అవకాశం కల్పించడం పట్ల ఇస్తారు బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందే భాస్కర్, తెలంగాణ భాష సంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ, భారత సంగీత నాటక అకాడమీకి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అంతరించిపోతున్న డప్పు దరువుకు ప్రాణం పోస్తున్న సతీష్ కి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రెండవసారి పాల్గొనే అవకాశం కలగటం పట్ల పలువురు అభినందించారు.

అయ్యప్ప స్వామి మహా పడిపూజ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట పట్టణంలో నిన్న శుక్రవారం రాత్రి నిర్వహించిన హరిహర సుత అయ్యప్ప స్వామి మహా పడిపూజలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్‌పర్సన్ బీర్ల అనిత పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకాలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప స్వామి మహా పడిపై ఉన్న జ్యోతిలను వెలిగించి ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

2025 వ సంవత్సరం పురస్కరించుకుని హైదరాబాద్ బంజారాహిల్స్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మెన్ మధుసుదన్‌రెడ్డి, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షునిగా మేకల రమేశ్

నవతెలంగాణ-రాజపేట

మండలంలోని నమిల గ్రామానికి చెందిన మేకల రమేశ్ బీజేపీ మండల అధ్యక్షులుగా శనివారం ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం శ్రమిస్తూ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.మండల పార్టీ అధ్యక్షునిగా రమేష్ ఎన్నిక పట్ల పలువురు అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

గంగపుత్రుల క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామానికి చెందిన గంగపుత్రులు కాయ వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్ శనివారం హైదరాబాద్ మత్స్యశాఖ భవనంలో ఆవిష్కరించారు.అనంతరం ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాయ ఆంజనేయులు, కాయ వెంకటేష్, కాయ ఉపేందర్, కాయ కరుణాకర్, కాయ రాము, కాయ సాయిబాబా, కాయ గణేష్, కాయ మధుబాబు, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కోదాడటౌన్

ప్రభుత్వబడి క్యాలెండర్ ఓపెన్ స్కూల్ అభ్యాసకులకు పంపిణీ ఓపెన్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోదాడ సెంటర్‌లో శనివారం పదవ తరగతి, ఇంటర్మీడియట్ అభ్యాసకులకు ప్రభుత్వ బడి జిల్లా పరిషత్ పాఠశాల కోదాడ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం,ఓపెన్ స్కూల్ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ డి.మార్కండేయ,ఉపాధ్యాయులు లింగయ్య, చిన్నప్ప, బడుగుల సైదులు, ఓపెన్ స్కూల్ అభ్యాసకులు పాల్గొన్నారు.



సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మోత్కూర్

చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ చైర్‌పర్సన్ కవిత, చేనేత కార్మికుల ఆధ్వర్యంలో . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేనేత జోలి శాఖ మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమ్మూర్తపు మురళి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండుగోని రామచంద్రగౌడ్, కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు,తెలంగాణ రాష్ట్ర చేనేత కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీ నరసయ్య, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం చేనేత విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు పోచం కన్నయ్య మండల చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు వంగరి రాములు చేనేత సహకార సంఘం అధ్యక్షులు జల్ది రాములు మేనేజర్ వేముల నరసయ్య కార్యదర్శి గంగుల నరసయ్య చుంచు లక్ష్మయ్య మార్కండేయ చేనేత సహకార సంఘం అధ్యక్షులు కొక్కుల సత్యనారాయణ, మోత్కూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు పోచం భిక్షపతి, మండల పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుండు ప్రసాద్, తాటి లక్ష్మణ్,జల్లి సోమయ్య, తవిటి హరినాథ్,పోచం నరసయ్య, గుర్రం అంబదాస్ ,కందుల వెంకన్న, పోచం రాజు, పెండెం శ్రీనివాస్, పసునూరు నారాయణ, పోచం శ్రీనివాస్, రేగోటి శ్రీనివాస్,దోర్నాల నరహరి, పసునూరు నారాయణ, పొడాల లక్ష్మీనర్సు, పసునూరు సురేష్,బండారు వాసు, చిందం చంద్రమౌళి, ఏల ఉప్పలయ్య, కొంగరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా షేక్ ఫాతిమా జయంతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండల కేంద్రంలో ముస్లిం మైనారిటీ ఆధ్వర్యంలో ముస్లిం తొలి మహిళ ఉపాధ్యాయురాలు షేక్ ఫాతిమా జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమ అధ్యక్షులు ఖాదర్ మాట్లాడుతూ ఫాతిమా జీవితం ఎందరికో ఆదర్శవంతంగా ఉండి వారి యొక్క అడుగుజాడల్లో నడిచి జీవితంలో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ మండల కమిటీ కోశాధికారి షేక్ యూసుఫ్, కౌన్సిలర్ భాష మైనార్టీ నాయకులు వహెస్సెన్, ఖలీమ్, రషీద్, రహమతుల్లా, ఖాసీం లయన్స్ క్లబ్ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, రామస్వామి, పూర్ణచంద్రారెడ్డి, బుద్ధారెడ్డి, రాపోలు నవీన్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య

నవతెలంగాణ-మోటకొండూరు

కాంగ్రెస్ నాయకులు గూండాలుగా వ్యవహరిస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బొట్ల యాదయ్య అన్నారు. శనివారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంత మంది కాంగ్రెస్ నాయకులు గూండాలుగా వ్యవహరించి జిల్లా కార్యాలయంపై దాడి చేసి ఫర్నిచర్‌ను ధ్వంసం చేయడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధానకార్యదర్శి ఎగ్గిడి కృష్ణ, టౌన్ ప్రెసిడెంట్ భూమండ్ల యాదయ్య, బొలగాని లక్ష్మి నారాయణ మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగె మధు నాయకులు రేగు చంద్రం , కాదూరి ఎలేందర్, బొట్ల ప్రశాంత్, కాస్పర్ రాజు, బంధనాదం, రాజు, పల్లె మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

నవతెలంగాణ-రాజాపేట

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర సర్పంచులు జేఏసీ తరపున హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్‌రెడ్డి హెచ్చరించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. 2019 నుంచి 2024 వరకు గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లు ఇచ్చిన ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు దేవి, మడోద్ రాములునాయక్, చెరుకు కనకయ్య ,పంబకర్నాకర్, మెండు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

జెల్ల పరమేష్ యువసేన ఆర్థికసాయం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన చేనేత కుటుంబానికి చెందిన బొమ్మిడి వెంకటయ్య కూతురు గౌతమి(23)మరణించగా శనివారం కుటుంబానికి జెల్ల పరమేష్ యువసేన తరపున రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జెల్ల పరమేష్, యువసేన సభ్యులు కొండల్ రెడ్డి, బోగ నాగరాజు,జెల్ల కర్ణాకర్ ఇండ్ల రామచందర్, భాస్కర్, నగేష్, ఉప్పలయ్య, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. జెల్ల పరమేష్ ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల విజ్ఞాన విహారయాత్రలు

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

మండల కేంద్రంలోని జెడ్‌పీహెచ్ఎస్, కొరటికల్ గ్రామంలోని జెడ్‌పీహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు శనివారం విజ్ఞాన విహారయాత్రకు వెళ్లి మేడారం, లక్నవరం, రామప్పగుడి,వేయి స్తంభాల దేవాలయం,భద్రకాళి ఆలయంలను సందర్శించారు, వాటి చరిత్రలను విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ మహాదేవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు వెంకన్న ఉపాధ్యాయులు సత్యం, ఎం లక్ష్మణ్, స్వామి, రవి, వరప్రసాద్, శ్రీనివాస చారి,వెంకటేశం విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

చేనేత అభయ హస్తం పథకంలో భాగంగా నేతన్న పొదుపు,నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాలకు అమలుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉత్తర్వులను జారీ చేసినందుకు కృతజ్ఞతగా శనివారం ఆత్మకూరు, పల్లెర్ల, రాఘవాపురం గ్రామాల్లోని చేనేత కార్మికులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సందర్భంగా పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు ఎలగందుల మహేష్ మాట్లాడుతూ చేనేత కార్మికులకు స్థితిగతులను తెలుసుకొని కార్మికుల అభివృద్ధికి, వారికి అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి,సీఎం రేవంత్ రెడ్డి చేనేత శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు మండల సంఘం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కె నరేందర్ గుప్తా మాజీ ఎంపిటిసి ఎస్ మల్లారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ తండ నరసింహ పద్మశాలి సంఘం పల్లెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ నాయకులు సాయిని అశోక్,గుర్రం మల్లేశం,ముషం చంద్రమౌళి,నిర్మల,చంద్రకళ, సత్యనారాయణ, సిద్దయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూరు ఎం

సంక్రాంతి పండుగ సందర్భంగా మండల కేంద్రంలో నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో ఈ నెల 13, 14, 15వ తేదీలలో నిర్వహించే సంక్రాంతి గ్రామీణ క్రీడోత్సవాలో మహిళలు యువకులు పాల్గొని క్రీడోత్సవాలను విజయవంతం చేయాలని నేతాజీ యువజన మండలి అధ్యక్షులు ప్రతి కంఠం శంతన్ రాజు ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ కోరారు. శనివారం మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి కార్యాలయంలో క్రీడోత్సవాల ప్రచార పత్రికను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో సభ్యులు దొంతర బోయిన మురళీకృష్ణ, నాతి మల్లికార్జున్, యాస సుభాష్ రెడ్డి, సతీష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

శౌరయ్య మృతికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మున్సిపాలిటీ పరిధిలోని తాపీ మేస్త్రి తిరగమల్ల శౌరయ్య అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆయన మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

విటల్ రావు పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 6న సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మాల సామాజిక వర్గంపై అనుచిత వాక్యాలు చేసిన వి విటల్ రావు జర్నలిస్టు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని తిరుమలగిరి మాల మహానాడు మండల అధ్యక్షులు గంట సందీప్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాలలు స్వర్గర్ని మాలలు రాజ్యాంగ వ్యతిరేకులని మాలలను సమాజం నుంచి వెలివేయాలని ఇలా నోటికి వచ్చినట్టుగా మాలలపై విషం చిమ్ముతూ అనుచిత వ్యాఖ్యలు మాట్లాడిన వి విటల్ రావు పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

బీఆర్ఎస్ కార్యాలయంపై దాడిని ఖండిస్తున్నాం

నవతెలంగాణ-మోత్కూర్

ఆరు గ్యారంటీలను అమలు చేయమని అడిగినందుకు భువనగిరి బీఆర్ఎస్ కార్యాలయం మీదకాంగ్రెస్ గుండాలుదాడిచేయడం పిరికిపందచర్యఅని మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొనతంయాకుబ్‌రెడ్డి, మోత్కూరు మండల అధ్యక్షులు పొన్నెబోయినరమేష్ అన్నారు. సందర్భంగా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్లతోవారు మాట్లాడారు. పదిసంవత్సరాలకాలంలో మేముఅధికారంలో ఉన్నప్పుడు మీరన్నమాటలకు మేముకూడాఇలాంటి దాడులకుపాల్పడితే. రాష్ట్రంలో ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా బయట తిరిగేవారా అనిప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు మండల పార్టీ అధ్యక్షులు . కొమ్మిడిప్రభాకర్ రెడ్డి. మున్సిపాలిటీ అధ్యక్షులు జంగ శ్రీనివాస్. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లీపిరెడ్డి మేఘారెడ్డి. రైతుబంధుఅధ్యక్షులుకొండ సోమల్లు. గజ్జిమల్లేష్ దాసరి తిరుమలేష్. భయ్యనిపిచ్చయ్య. విష్ణుమూర్తి. సొల్లేటినరేష్. నేర్లకంటి మచ్చగిరి.


మోత్కూర్

విద్యాసాగర్. బందెల శ్రీను. పొన్నెబోయిన మచ్చగిరి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని ఖండిస్తున్నామని బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు పోలగోని వెంకటేష్‌గౌడ్ అన్నారు.మండలకేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సహనం, సమన్వయం కోల్పోతే ప్రజలకు దూరం అవుతుందని హెచ్చరించారు.

నేత్ర,శరీర,అవయవ దానం చేయండి..ప్రాణదాతలు కండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నేత్ర,శరీర,అవయవదానం చేయండి.. ప్రాణ దాతలు కండి అని తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కె.మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శి కె.శంకర్ రావులు అన్నారు. ఆలేరు మండలకేంద్రంలో శనివారం మాట్లాడుతూ సమాజహితం కోరి, స్వచ్ఛందంగా అవయవ దానం చేసి,స్ఫూర్తిగా నిలువాలన్నారు. ఒక్క పార్థివదేహంతో 100 మంది వైద్య విద్యార్థులు వైద్య విద్యను నేర్చుకుంటారన్నారు.శాస్త్ర పరిశోధనకు కూడా తోడ్పడుతుందన్నారు. పార్థివదేహం కాలుస్తే బూడిదవుతుంది పాతి పెడితే మట్టి అవుతుందన్నారు.మరణానంతరం అందరం నేత్ర అవయవ శరీరదానాలు చేయడానికి ముందుకు రావాలని కోరారు. వివరాలకు నెంబర్ 8790548706 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రేమ సేవాసదనం వ్యవస్థాపకులు,ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్‌రావు, పి.ఉపేందర్‌రెడ్డి, సీహెచ్.దళపతి, డాక్టర్ రాజేంద్రప్రసాద్,రామకృష్ణా రావు,సుజాత,మండల రవీందర్, సాయిరెడ్డి, కె.సతీష్‌రెడ్డి, డీ.రాధాకృష్ణన్,పద్మజ,ప్రేమ సేవాసదనం స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ మహమ్మద్ ఖుర్షీద్‌పాషా,సాయిబాబా,మధుసూదన్, అసోసియేషన్ అధ్యక్షులు కోనరెడ్డి మల్లారెడ్డి, సలహాదారు ఆడెపు రాజేంద్రప్రసాద్, దళపతి, తాటిపల్లి జనార్ధన్‌రెడ్డి తదితర సామాజికవాదులు పాల్గొన్నారు.



కన్నుల పండువగా కుడారై ఉత్సవం

108 గిన్నెలతో స్వామివారికి ప్రసాదం

నవతెలంగాణ-మిర్యాలగూడ

ధనుర్మాస వేడుకల్లో రైల్వే కాలనీ శ్రీ సాయి దత్త ఆశ్రమంలోని శ్రీ అష్టలక్ష్మి మందిరం శనివారం 108 గిన్నెలలో ప్రసాదాలు తయారుచేసి స్వామివారికి నివేదించారు. పట్టణం పరిసర ప్రాంతాల నుంచి మహిళలు తరలివచ్చి తిరుప్పావై పారాయణ చేశారు కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గుండా శ్రీనివాస్ ఉపాధ్యక్షుడు ప్రతాప్ ప్రధాన కార్యదర్శి నరేందర్. కోశాధికారి మట్టయ్య జానకి రాముడు శ్రీనివాస బాబు, విక్రమ్, పద్మ, సీత భవాని కళ్యాణి సుకన్య తదితరులు పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

చిట్యాల : మండలంలోని నేరడ గ్రామంలో గల సీతారామచంద్రస్వామి ఆలయంలో ధనుర్మాస మార్గళి మహోత్సవం సందర్భంగా 27వ రోజు శనివారం కూడారై మహోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివార్లకు అర్చకులు పాండురంగాచార్యులు 108 గంగాలములతో ప్రత్యేక మహా ప్రసాదం నివేదన చేశారు.

పద్మశాలి సంఘ భవనంలో పాలాభిషేకం

నవతెలంగాణ-రాజాపేట

రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని శ్రీ రఘునాథ మర్కెండయ పద్మశాలి సంఘ భవనంలో సంఘం అధ్యక్షులు బింగి బాలరాజు, తాజా మాజీ సర్పంచ్ గాడిపెల్లి శ్రవణ్ కుమార్ పద్మశాలి సంఘం వారు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఫోటోలకు పాలాభిషేకం చేశారు.ఈ పథకాలను అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకి, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

సంఘీభావ సభకు తరలిన ఎంఈఎఫ్ నాయకులు

నవతెలంగాణ-కోదాడటౌన్

హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే మాదిగ మేధావుల సంఘీభావ సదస్సుకు ఎం ఈ ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి కత్తి వెంకటేశ్వర్లు మాదిగ ఆధ్వర్యంలో శనివారం కోదాడ నుంచి నాయకులు భారీగా తరలి వెళ్లారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏపూరి పర్వతాలు, పిడమర్తి సైదులు, చేకూరి రమేష్, నెమ్మది ఉపేందర్, నందిగామ ఆనంద్, మాదాసు బాబు, బుచ్చారావు, అక్షపతి, ఉపేందర్,రవి, భద్రం వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సంస్థాన్ ట్రస్టు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

నవతెలంగాణ-నకిరేకల్

శ్రీ షిర్డీ సాయిబాబా సంస్థాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 12 న ఉదయం 10 గంటలకు సంక్రాంతి పండుగ సందర్భంగా శ్రీ ఐశ్వర్య సాయి మందిర ప్రాంగణంలో ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. పోటీలలో పాల్గొనే మహిళలు ఎవరి రంగులు వారే తెచ్చుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ట్రస్ట్ కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ప్రతినిధులు తోసుపునూరి రాంబాబు, వలిశెట్టి స్వప్న, బండారు వేణుగోపాలు, జోరిగల శ్రీనివాసులు,పిల్లలమర్రి సునీత, దుర్గి మురళీధర్ శర్మ పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో విద్యార్థినులు విద్యలో రాణించాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్



చదువుల తల్లి సావిత్రిబాయిపూలే స్ఫూర్తితో విద్యార్థులు, విద్యతోపాటు సాంస్కృతిక రంగాలలో రాణించాలని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేశ్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ అన్నారు. మండల కేంద్రంలోని వీఆర్ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో సంక్రాంతి క్రీడోత్సవాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతగా ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయురాలు భారతమ్మ,బట్టికారి స్వరూప వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్, డి.వై. ఎఫ్.ఐ పట్టణ కార్యదర్శి బోనగిరి గణేష్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. మహిళలు సంఘటితం అయ్యే విధంగా విద్యార్థినిలు చైతన్యం కలిగి భవిష్యత్తులో వచ్చే సవాళ్లను ఎదుర్కొనేందుకు విజ్ఞానాన్ని పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వి ఆర్ కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప, ఎస్ఎఫ్ఐ ,డివైఎఫ్ఐ సంఘ సభ్యులు మాధానీ నవీన్, గాడిపల్లి ప్రశాంత్, రేగోటి ప్రశాంత్, కాముని ప్రణయ్, కంతి విక్రమ్ ,రాజు, కళాశాల అధ్యాపకులు కుంతావత్ కమలాకర్,కే.మధు, ఏ.పరుశరాములు ,సునంద ,మదన్,మానస,జ్యోతి విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.